


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 25TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 294 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 25 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 294 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్రంలో 2 ఎంవీ సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభం



# ధరణి పేరిట భూములు కొల్లగొట్టారు

### గత ప్రభుత్వ పెద్దలే సర్కారు భూములను కాజేశారు.. ఫోరెన్సిక్ ఆడిట్‌లో ఈ విషయం వెల్లడైంది: పొంగులేటి

**హైదరాబాద్, జనవరి 24:**

ధరణి పోర్టల్?ను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వంలోని పెద్ద లు సర్కారు భూములను కాజేశారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష??సరెడ్డి ఆరోపించారు. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో ప్రయోగాత్మకంగా నిర్వహించిన ఫోరెన్సిక్? ఆడిట్?లో ఈ విషయం తేలిందన్నారు. ఫోరెన్సిక్? ఆడి ట్? ప్రాథమిక నివేదిక శనివారం మంత్రి పొంగులేటి చేతికి అందింది. కాగా, ప్రాథమిక నివేదికలో అవినీతి, అక్రమాలు అనేకం జరిగినట్లు తేలిందని, ఈ నివేదికను పరిశీలించిన తరువాత 31 జిల్లాల్లో ఆడిట్? నిర్వహిస్తామని చెప్పారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భూములు స్వాహా చేసినవారి బాగోతం బయట పెడతామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్?లోని సాంకేతిక లోపాల వల్లనే రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఇటీవల జనగామలో వెలుగులోకి వచ్చిన భూముల రిజిస్ట్రేషన్? కుంభకోణంపై ఏర్పాటు చేసిన




# చిల్లర పనులకు రాలేదు

### - నాకు ఉన్నతమైన ఆలోచనలున్నాయి.. రాధాకృష్ణ ఇప్పటికైనా వాస్తవాలు గమనించాలి
### - సింగరేణిలో టెండర్లన్నింటిపైనా సిట్‌తో..విచారణ జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధం
### - డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్, జనవరి 24 :**



తాను చిల్లర పనులకు, చిల్లర కార్యకలాపాల కోసం రాజకీయాల్లోకి రాలేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తనకు ఉన్నతమైన ఆలోచనలు, భావాలు ఉన్నాయని తెలిపారు. తనది సుదీర్ఘ ప్రయాణమని, ఒక్క రోజులో రాలేదని, ఎన్నో ఒత్తిళ్లకు తట్టుకొని ఇక్కడిదాకా వచ్చానని చెప్పారు. ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ ఇప్పటికైనా వాస్తవాలు గమనించాలని, ఆయన రాసింది పొరపాటు అని పేర్కొంటూ వాస్తవాలను ప్రచురిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్?లోని జనహిత సమావేశమందిరంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టివిక్రమార్క విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "రాధాకృష్ణగారూ.. ఇప్పటికైనా వాస్తవాలు గమనించాలి. మీరు రాసిన కథనాలన్నీ తప్పు అని, వాటిని తిరిగి ప్రపంచానికి, తెలంగాణ ప్రజలకు తెలియజేస్తారని ఆశిస్తున్నా. అలా జరగకపోతే నా పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగినట్లే. 40 ఏళ్లుగా పోగేసుకున్న నా వ్యక్తిత్వ హననం జరిగింది. ఇది తగదు. నేను చిల్లర పనులకు, చిల్లర కార్యకలాపాలకు రాలేదు. నాకు వేరే ఉన్నతమైన ఆలోచనలు, భావాలున్నాయి. వాటిని అమలు చేసుకుంటూ పోవాలి కాబట్టి నేను స్పష్టంగా

# మంటల్లో ఐదుగురు!

### - హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్ సిటీ/అఫ్జల్‌గంజ్/మంగళ్‌హాట్, జనవరి 24:**



రాష్ట్ర రాజధాని హైదరాబాద్?లో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒక్కటైన నాంపల్లిలో శనివారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. నాంపల్లి చీరాగ్‌గల్లీలో ఉన్న బచాస్ ఫర్నిచర్ క్యాసిల్? అనే భవనంలో శనివారం మధ్యాహ్నం 12:30-1:00 సమయంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జీ ప్లస్? నాలుగు అంతస్తులు ఉన్న ఈ భవనంలో సతీష్? గుప్తా అనే వ్యక్తి కొన్నేళ్లుగా వివిధ రకాల ఫర్నిచర్? వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. భవనంలో రెండు సెల్లార్లు ఉండగా శనివారం మధ్యాహ్నం ఓ సెల్లార్‌లో మొదలైన మంటలు భవనమంతా విస్తరించాయి. భవనంలోని ఓ సెల్లార్‌లో ముగ్గురు వాచ్?మెన్‌ల కుటుంబాలు నివసిస్తుండగా.. అందులో ఒక

చెందిన ఇంతియాజ్, హబీబ్ అనే యువకులు, మరో వాచ్‌మెన్ కుటుంబానికి చెందిన వృద్ధురాలు(60) లోపలే చిక్కుకున్నారు.

# ప్రియుడు దక్కలేదని.. హెచ్ఐవీ ఇంజెక్షన్!

### అతని భార్యకు ప్రాణాంతక రక్తాన్ని ఎక్కించిన నర్సు కర్నూలులో నిర్ఘాంతపోయే ఘటన



కర్నూలు క్రైం, జనవరి 24

తెలంగాణ రాష్ట్రం ఇల్లెందులో జరిగిన యధార్థ సంఘటన ఆధారంగా ఇటీవల 'రాజు వెడ్స్? రాంబాయి' సినిమా వచ్చింది. తనకు నచ్చని వ్యక్తిని ప్రేమించిందన్న కోపంతో హెచ్?ఐవీ పాజిటివ్? రక్తాన్ని కన్న కుమార్తెకు తండ్రి ఇంజెక్షన్? చేయడం ఆ సినిమా ప్రధాన ఇతివృత్తం. సరిగ్గా అలాంటి సంఘటనే ఒకటి కర్నూలు జిల్లాలో ఇటీవల జరిగింది. అయితే ఇక్కడ ఇంజక్షన్? చేసిన వ్యక్తి తండ్రి కాదు. అసూయతో రగిలిపోయిన ఓ మహిళ ఈ ఘోరానికి పాల్పడింది. తాను ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుందనే అక్కసుతో సాటి మహిళకు హెచ్?ఐవీ రక్తాన్ని ఇంజెక్షన్? చేసింది. సభ్య సమాజం నిర్ఘాంతపోయేలా ఉన్న ఆ ఘటనకు సంబంధించిన

## భారత్‌పై సుంకాలు తగ్గొచ్చు!

చైనా వస్తువులను అమెరికాలోకి తరలించేందుకు తన దేశాన్ని చైనాకు గోదాములా మార్చేయాలని కెనడా ప్రధాని మార్క్? కార్నీ ప్రయత్నిస్తున్నారని శనివారం విమర్శించారు. ఈ ప్రయత్నాలను ఆపకపోతే అమెరికాలోకి వచ్చే కెనడా వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టంచేశారు.

**అమెరికా నూతన జాతీయ రక్షణ వ్యూహం**

'అమెరికా ఫస్ట్?' అన్న తన నినాదాన్ని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్? మరింత ముందుకు తీసుకు వెళ్తున్నారు. దీనిలో భాగంగానే తమ జాతీయ రక్షణ వ్యూహంలో కీలక మార్పులు చేశారు. ఇకపై అమెరికా మిత్రదేశాలు వారి భద్రతను వారే చూసుకోవాలని అమెరికా తేల్చి చెబుతోంది. ఈ మేరకు అమెరికా రక్షణ శాఖ కార్యాలయం 34 పేజీలతో కూడిన జాతీయ భద్రతా వ్యూహాన్ని రూపొందించింది. 2022 తర్వాత తొలిసారి రూపొందించిన అమెరికా రక్షణ వ్యూహం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇప్పటివరకు మిత్రదేశాల రక్షణ ఖర్చులను గతంలోని అమెరికా ప్రభుత్వాలే భరించాయని, ఇకపై అటువంటి విధానం ఉండదని ఈ నివేదిక పేర్కొంది. మిత్రదేశాలు వాటి రక్షణ ఖర్చులను వారే పెట్టుకోవాలని స్పష్టం చేసింది. యూర?పనుంచి ఆసియా వరకు ఉన్న అనేక మిత్రదేశాలు అమెరికాపైనే ఆధారపడి తమ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకోలేదని చెప్పింది. ఇకపై రష్యా, ఉత్తర కొరియా వంటి దేశాలనుంచి వచ్చే ముప్పును ఎదుర్కోవడంలో వారే కీలకంగా వ్యవహరించాలని తెలిపింది.

## మంటల్లో ఐదుగురు!

ఆరు గంటలకు పైగా శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది దాదాపు 23 అగ్నిమాపక యంత్రాలను వినియోగించి మంటలను అదుపులోకి తెచ్చారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే సెల్లార్లు నీటితో నిండిపోగా, భవనమంతా పొగ కమ్మేయడంతో భవనంలో చిక్కుకున్న వారి ఆచూకీని కనుగొనేందుకు సిబ్బంది శ్రమిస్తున్నారు. రోబో సాయంతో వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాక సిబ్బంది, అబిడ్స్? ఇన్?స్పెక్టర్? రాములు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మొదట నాలుగు ఫైర్? ఇంజన్?లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. సాయంత్రమైనా మంటలు అదుపులోకి రాకపోవడంతో బాహుబలి క్రేన్?, రోబో వంటి ఇతర సాంకేతిక ఎక్వి?పమెంట్?తో ఫైర్?, డిజాస్టర్? రెస్క్యూ బృందాలను ఉన్నతాధికారులు రంగంలోకి దించారు. హైదరాబాద్? పోలీస్? కమిషనర్? వీసీ సజ్జనార్?, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్?సింగ్? మాన్? సాయంత్రం ఐదు గంటల సమయంలో ఘటనా స్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం అధికారుల ఆదేశాల మేరకు అగ్నిమాపక సిబ్బంది మంటల వ్యాపించిన అన్ని ఫ్లోర్లలకు ఉన్న అద్దాలను భారీ బ్రాంటో యంత్రంతో బద్దలుకొట్టారు. ఎగసిపడుతున్న దట్టమైన పొగలపై నీళ్లను చల్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే, రాత్రి 9:00ల వరకు భవనం లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలియరాలేదు. ఇక, ఘటనాస్థలంలో సీపీ సజ్జనార్? విలేకరులతో మాట్లాడారు. క్షతగాత్రులను కాపాడటానికి అగ్నిమాపక శాఖకు చెందిన రోబోను లోపలికి పంపామని తెలిపారు. కాగా, ప్రమాద తీవ్రతను అంచానా వేయడంలో అగ్నిమాపక సిబ్బంది విఫలం అయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నం సుమారు 12:30- 1:00 మధ్యలో అగ్ని ప్రమాదం సంభవించగా సాయంత్రం 4:30 వరకు అంటే 4 గంటలపాటు కేవలం మంటలు ఆర్పుతూ కాలయాపన చేశారని అంటున్నారు.

స్కూలుకు వెళ్లకపోవడమే తప్పయింది

బచాస్? ఫర్నిచర్? క్యాసిల్? భవనం సెల్లార్?లో మూడు వాచ్?మెన్? కుటుంబాలు నివసిస్తున్నాయి. నల్లగొండ జిల్లా మాల్?కు చెందిన యాదయ్య, లక్ష్మి దంపతులు గత ఎనిమిదేళ్లుగా అదే భవనంలో వాచ్?మెన్?లుగా పని చేస్తూ సెల్లార్?లో నివాసముంటున్నారు. వారి పిల్లలు ప్రణీత్? (12) అఖిల్? (8) గన్?ఫౌండ్రీలోని ఆలియా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. వ్యక్తిగత పని మీద తండ్రి స్వగ్రామానికి వెళ్లగా.. ఇంట్లో తండ్రి లేకపోవడంతో ఆలస్యంగా నిద్రలేచిన చిన్నారులు శనివారం పాఠశాలకు వెళ్లలేదు. పిల్లలను ఇంట్లోనే ఉంచి తల్లిలక్ష్మి పనిలోకి వెళ్లింది. మధ్యాహ్నం భవనంలో అంటుకోవడం, దట్టమైన పొగలు కమ్ముకోవడం, మంటలు వ్యాపించడంతో చిన్నారులు భవనంలోనే ఉండిపోయారు. వారితో పాటు.. అదే సెల్లార్?లో ఉండే మరో వాచ్?మెన్? కుటుంబానికి చెందిన వృదు?రాలు కూడా లోపల ఉండిపోయిందని చెబుతున్నారు. ఇక, సెల్లార్?లో చిక్కుకున్న చిన్నారుల కేకలు విన్న అదే భవనంలో ఫిట్టర్?గా పనిచేస్తున్న ఇంతియాజ్?, మరో వాచ్?మెన్? కుటుంబానికి చెందిన ఆటోడ్రైవర్? హబీబ్? లోపలికి వెళ్లినట్లు తెలిసింది. చిన్నారులను కాపాడేందుకు వెళ్లిన వారిద్దరూ కూడా వెనక్కి తిరిగి రాలేదు. దీంతో మొత్తం ఐదుగురు ఆ మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వారు కాకుండా ఇంకా ఎవరైనా మంటల్లో చిక్కుకున్నారా..? అనేది తెలియాల్సి ఉంది.

# చిల్లర పనులకు రాలేదు

చెబుతున్నా. నేను పోగేసుకున్న నా వ్యక్తిత్వాన్ని నువ్వు ఒక్కరోజుతో, ఒక్క కలంతో కాలరాస్తా అంటే.. చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేను. నేను వ్యక్తిగతంగా, ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అడుగుతున్నా. మీరు రాసింది పొరపాటు అని, తిరిగి వాస్తవాలన్నీ ప్రచురిస్తారని భావిస్తున్నా. మీ అవసరాలు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రంపై, సింగరేణిపై తప్పుడు ప్రచారం చే యొద్దు. మీకేమైనా అనుమానాలుంటే నా ఇంటి తలుపులు 24 గంటలు తెరిచే ఉంటాయి. ఏ సమయంలో వచ్చి తలుపు తట్టినా చాలు.. వాస్తవాలు బయట పెట్టడానికి సిద్ధం" అని భట్టివిక్రమార్క అన్నారు. తప్పుడు ప్రచారంతో రాష్ట్రంపై నిందలు మోపుతున్నారని, ఊహాగానాలతో కూడిన కథనాలు అల్లుకుంటూ రోజుకో కథనం వండి వారుస్తున్నారని ఆరోపించారు. సింగరేణి ఆస్తులను కాపాడే వ్యక్తిగా.. ఈ కథనాలు ఏ రాబందులు, గద్దలు, ఏ దోపిడిదారుల ప్రయోజనాల కోసం రాస్తున్నారని ప్రశ్నిస్తున్నానన్నారు.

**ఎవరి ప్రయోజనాల కోసమో తెలియదు..**

"పెట్టుబడులు, కట్టుకథల విషపు రాధాకృష్ణ తొలి పలుకుతో లేపిన తెరతో ఈ కథనాలు వస్తున్నాయి. తొలి పలుకుల రాతల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో తెలియదు. తెలిసిన కొద్ది మంది వ్యక్తులకు నైనీ బొగ్గు బ్లాకును కట్టబెట్టడానికి సైట్? విజిట్? నిబంధన పెట్టి, ఎవరో వారికి సంబంధించిన వ్యక్తులకు కట్టబెట్టాలనే ఊహాగానాలతో కథనాలు రాశారు. సింగరేణిని దోచిపెట్టడానికి ప్రయత్నం జరుగుతుందని రాశారు. వారు రాయగానే.. ఇంకో ఆయన (హరీశ్?రావు) లేఖ రాశారు. ఇంకో ఆయన (కిషన్?రెడ్డి) అక్కడి నుంచి వచ్చారు. అసలేంటి మీ ముగ్గురి మధ్య సంబంధం? రాధాకృష్ణ గారూ.. నువ్వు ఊహించిందంతా రాసుకున్నావు.. పరవాలేదు. వాస్తవానికి ఈ టెండర్లు, ఈ వ్యవహారాలు, రోజువారీ కార్యక్రమాలు ఏ ఒక్క నిర్ణయం కూడా సంబంధిత మంత్రివద్దకు రాదు. ఒక్క ఫైలు కూడా రాదు. సింగరేణి పాలకమండలి బోర్డు 105 ఏళ్లుగా ఏర్పడిన అటానమస్? సంస్థ. నిర్ణయాలన్నీ ఆ సంస్థే తీసుకుంటుంది. విషయ పరిజ్ఞానం, ఇంగిత జ్ఞానం ఉన్నవారెవరూ ఇది రాయరు. వారం రోజుల్లో రాసింది పొరపాటు అని మార్చుకుంటారని అనుకున్నా" అని భట్టివిక్రమార్క అన్నారు.

**అన్ని టెండర్లపైనా విచారణకు సిద్ధం..**

నైనీ బ్లాక్? టెండర్లపై మాత్రమే కాకుండా.. సింగరేణిలో 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని రకాల టెండర్లపైనా విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్నారని, హరీశ్?రావు లేఖ రాస్తే.. సీఎంతిరిగి రాగానే తాను స్వయంగా ఆయనతో మాట్లాడి విచారణకు ఆదేశించేలా చూస్తానని అన్నారు. విచారణ జరిగితే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. సింగరేణిపై "కొన్ని కట్టుకథలు, కొన్ని రాతలు, కొన్ని లేఖలు, కొన్ని రివ్యూలు.. అంతిమంగా 42 వేల మంది రెగ్యులర్? ఉద్యోగులు, 30 వేల మంది ఔట్?సోర్సింగ్? ఉద్యోగుల మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీసేలా అపవాదులు ప్రచారం చేస్తున్నారు. హరీశ్?రావు లేఖ రాయడం మంచికే అయింది. నేనొక్కడినే వాస్తవాలు చెబితే ఎట్లా? లేఖ రాశారు.. వాళ్లు ఎగ్జామిన్? చేస్తున్నారు. దీనిని స్వాగతిస్తున్నా. రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు కూడా వాస్తవాలు తెలియాలి. కేవలం కొద్దిమంది వ్యక్తిగత ప్రయోజనాల కోసం, ఆస్తులను పెంచుకోవడానికి.. వ్యక్తులపై అడ్డగోలు ప్రచారం చేస్తున్నవారి వాస్తవరూపం బయటికి రావాలి" అని భట్టివిక్రమార్క వ్యాఖ్యానించారు.

**సైట్ విజిట్ నిబంధన పాతదే..**

టెండర్లు దాఖలు చేసేవారు విధిగా సైట్?ను సందర్శించి, ఆ సైట్?ను సందర్శించినట్లు సర్టిఫికెట్లు పొందడం అనే నిబంధనలు పాతవేనని డిప్యూటీ సీఎం అన్నారు. కాంట్రాక్టు ఇచ్చేటప్పుడు సైట్? విజిట్? అనేది తాము కొత్తగా పెట్టిన నిబంధన కాదని, కోల్? ఇండియాతోపాటు ఎన్?ఎండీసీ, ఆయిల్? కంపెనీలు ఇతర ప్రధాన కంపెనీల్లో ఇప్పటికే ఈ నిబంధన ఉందని చెప్పారు. "సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాకు కాంట్రాక్ట్? విషయంలో కాంట్రాక్టర్లు ముందుగా సైట్? విజిట్? చేయాలని, ఆ మేరకు గని అధికారుల నుంచి సైట్? విజిట్? సర్టిఫికెట్? పొందితేనే కాంట్రాక్టు లో బిడ్డింగ్? చేయడానికి అర్హత కల్పిస్తూ నేనేదో కొత్త నిబంధన పెట్టినట్లు ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ నిబంధన దేశంలో మరెక్కడా లేదని, కేవలం కొందరు భట్టి విక్రమార్కకు చెందిన వారికి కాంట్రాక్టు అప్పగించడానికే ఇలా చేశారంటూ కట్టుకథలు, పిట్టకథలు అల్లి వార్త ప్రచురించారు" భట్టివిక్రమార్క విమర్శించారు. 2018, 2021, 2023లో కోల్? ఇండియా అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్? (సెంట్రల్? ప్లానింగ్? అండ్? డిజైన్? ఇన్?స్టిట్యూట్? లిమిటెడ్?) రూపొందించిన సింగరేణి టెండర్? డాక్యుమెంట్?లో, ఇతర కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలైన ఎన్?ఎండీసీ, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్? విభాగం, డిఫెన్స్? విభాగం, గుజరాత్? రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏళ్లుగా సైట్? విజిట్? నిబంధన ఉందన్నారు. ఈ మేరకు ఆయా కంపెనీలకు సంబంధించిన టెండర్? లేఖలను చూపించారు. సింగరేణిలో డీజిల్? సరఫరాను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణానికి

## ధరణి పేరిట భూములు

# కొల్లగొట్టారు

ఉన్నతస్థాయి కమిటీతో సచివాలయంలో శనివారం మంత్రి పొం[illegible]సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. భూభారతి పోర్టల్? ద్వారా లోపభూయిష్టంగా ఉన్న ధరణి లోపాలను గుర్తించి సరిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ భూములను కొల్లగొట్టిన వారిని, రిజిస్ట్రేషన్ల చలానా సొమ్ములు కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కాగా, ధరణి పోర్టల్? మొదలైనప్పటి నుంచి 52 లక్షల లావాదేవీలు జరిగాయని, అందులో 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించామని కమిటీ సభ్యులు తెలిపారు. 1109 డాక్యుమెంట్లకు సంబంధించి రూ.4 కోట్లను ప్రభుత్వానికి చెల్లించలేదని మంత్రికి వివరించారు. మొత్తం లావాదేవీల్లో ఇప్పటి వరకు 35 లక్షల లావాదేవీలను పరిశీలించామన్నారు. కాగా, భూముల రిజిస్ట్రేషన్? అక్రమాలు 9 జిల్లాల్లోని 35 మండలాల్లో జరిగాయని మంత్రి తెలిపారు. 48 మందిపై క్రిమినల్? కేసులు నమోదు చేశామన్నారు.

నేడు సర్వేయర్లకు లైసెన్స్?ల అందజేత..లైసెన్స్? సర్వేయర్లకు ఆదివారం ఖమ్మం కలెక్టరేట్?లో లైసెన్సులు అందజేయనున్నట్లు మంత్రి పొం గులేటి తెలిపారు. 2వేల మందికి లైసెన్సులు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో నక్ష లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ల సంఘం 2026 డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విక్టర్?, కార్యదర్శి చంద్రకళ మాట్లాడుతూ అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారుసీఎం రేవంత్? రెడ్డిపై కేటీఆర్? మాట్లాడుతున్న భాష సరిగా లేదని, ఆయన మతి లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి ఆక్షేపించారు. కేటీఆర్? స్థాయికి సీఎం రేవంత్? అవసరం లేదని, తాను సరిపోతానని అన్నారు. శనివారం సచివాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బట్టకాల్చి మీద వేయడమే ప్రతిపక్షం పని అన్నట్లుగా బీఆర్?ఎస్? నేతలు వ్యవహరిస్తున్నారని తప్పుబట్టారు. బీఆర్?ఎస్? పాలనలో అక్రమాలు జరిగినట్లే ఇప్పుడు కూడా జరుగుతున్నాయని వారు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్? రెండేళ్ల పాలనలో ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. ఇంకా అధికారంలో ఉన్నట్లు ప్రతిపక్ష నేతల వ్యవహారశైలి ఉందని, మరోసారి అధికారంలోకి వస్తామని బీఆర్?ఎస్? పగటి కలలు కంటోందని ఎద్దేవా చేశారు. మునిసిపల్? ఎన్నికలను వ్యక్తిగతంగా తాను రిఫరెండంగానే భావిస్తున్నానని పొంగులేటి చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిందే ఈ ఎన్నికల్లోనూ జరుగుతుందన్నారు. ఆనాడు సోయి లేకుండా ఇష్టానుసారం జిల్లాలు ఏర్పాటు చేసి.. ఇప్పుడు అగ్నిగుండం చేస్తామని మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో జిల్లాల పునర్? వ్యవస్థీకరణ చేపడతామని చెప్పారు.

## రాష్ట్రంలో 2 ఎమ్‌వీ సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభం

తెలంగాణలో పీఎం- కుసుమ్? పథకం కింద తొలి 'రెండు మెగావాట్ల సోలార్? పవర్? ప్లాంట్?' రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారంలో నిర్మాణం పూర్తి చేసుకుని గ్రిడ్?కు అనుసంధానం అయ్యింది.

రాష్ట్రంలో 2 ఎమ్?వీ సోలార్? ప్రాజెక్ట్? ప్రారంభం

సిరిసిల్ల, జనవరి 24 (ఆంధ్ర జ్యోతి): తెలంగాణలో పీఎం- కుసుమ్? పథకం కింద తొలి 'రెండు మెగావాట్ల సోలార్? పవర్? ప్లాంట్?' రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారంలో నిర్మాణం పూర్తి చేసుకుని గ్రిడ్?కు అనుసంధానం అయ్యింది. శనివారం సాయంత్రం ఎన్పీడీసీఎల్?, రెడ్కో అధికారులు సమీప 33/11 కేవీ ధర్మారం సబ్?స్టేషన్? వద్ద గ్రిడ్?కు విజయవంతంగా అనుసంధానం చేసి సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్? ఎస్?ఈ రమేశ్?బాబు మాట్లాడుతూ.. రైతులు తమ పంట పొలాల్లో సోలార్? విద్యుత్? ఉత్పత్తి చేయడానికి పీఎం- కుసుమ్? పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు.

## ప్రియుడు దక్కలేదని.. హెచ్‌ఐవీ ఇంజెక్షన్!

వివరాలను శనివారం సాయంత్రం కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్? విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 9వ తేదీన మధ్యాహ్న సమయంలో మూడో పట్టణ పోలీస్? స్టేషన్? పరిధిలో ఓ మహిళా డాక్టర్? స్కూటీపై ఇంటికి వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మోటార్? సైకిల్?పై వచ్చి ఢీకొట్టారు. ఆ డాక్టర్? కిందపడిపోవడంతో అక్కడే ఉన్న ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి సాయం చేస్తున్నట్లు నటించి ఆటో ఎక్కిస్తామని చెప్పి ఆ సమయంలో ఆ మహిళా డాక్టర్?కు ఓ ఇంజక్షన్? చేశారు. ఆ మహిళా డాక్టర్? గట్టిగా కేకలు వేయగా, వారు అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే ఆ వైద్యురాలు భర్తకు సమాచారం ఇచ్చింది. తనపై విష ప్రయోగం జరిగిందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు, సెల్? టవర్? లొకేషన్? ఆధారంగా ఆ సమయంలో నలుగురు నిందితులు అక్కడ ఉన్నట్లుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. బీచుపల్లి బోయ వసుంధర అలియాస్? వేదవతి (కర్నూలు), కొంగె జ్యోతి (ఆదోని), భూమా జశ్వంత్? (మంత్రాలయం), భూమా శృతి (మంత్రాలయం)లను నిందితులుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో వసుంధర అనే మహిళ నర్సుగా పని చేస్తోంది. ఆమె గతంలో ఓ డాక్టర్?ను ప్రేమించింది. అయితే ఆ డాక్టర్? వసుంధరను కాదని వైద్యురాలిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో తన ప్రియుడి భార్యపై వసుంధర ద్వేషం పెంచుకుంది. ఆ వైద్యురాలికి హెచ్?ఐవీ ఇంజెక్షన్? చేయాలని ప్లాన్? వేసింది. ఇందుకు ఆమె ఇతర నిందితుల సహకారం తీసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెచ్?ఐవీ పేషెంట్ల నుంచి ఇతర నర్సుల సహకారంతో హెచ్?ఐవీ వైర్?సతో కూడిన రక్తాన్ని సేకరించింది. ఆ రక్తాన్ని సదరు వైద్యురాలిపై ఇంజెక్షన్? రూపంలో ప్రయోగించింది. నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా /నస్పూర్ /జనవరి 24 /అక్షరం న్యూస్ -**

బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 'బేటి బచావో – బేటి పడావో' కార్యక్రమంలో భాగంగా బాలికల రక్షణ, విద్య కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. భ్రూణహత్యల నివారణ, బాల్యవివాహాల నియంత్రణ ద్వారా బాలికలను రక్షించుకోవాలని, వారికి కల్పించిన జీవించే హక్కు, అభివృద్ధి హక్కులను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా రాష్ట్రంలో బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నామని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ మాట్లాడుతూ.. బాలికలు ప్రతి విషయంలో నైపుణ్యం పెంపొందించుకోవాలని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం జాతీయ బాలికల దినోత్సవ గోడప్రతులను ఆవిష్కరించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన బాలికలను ఈ సందర్భంగా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, విద్యాశాఖ అధికారి యాదయ్య, డి.ఆర్.డి.ఓ కిషన్ మరియు ఇతర శాఖల అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి మిలీనియం హాల్లో మెప్మా సిబ్బందితో ఎమ్మెల్యే రివ్యూ సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్





ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడప గడపకు అందేలా మెప్మా సిబ్బంది , ఆర్ పి లు అవగాహన కల్పించాలని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు. ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మెప్మా సిబ్బందితో శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ఇంటింటా వివరించాలని అన్నారు. 18 నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న నిరుపేద మహిళలందరూ స్వశక్తి సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకై ఆసక్తి ఉన్న వారిని గుర్తిస్తే వారికి కావాల్సిన నైపుణ్యాన్ని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఇవ్వడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తానని అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ , పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసుకోదలిచిన స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వ స్థలం ఇప్పించడంతో పాటు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి సహకారం అందిస్తానని అన్నారు. ఆసక్తి ఉన్న మహిళలకు యాభయ్ వేల రూపాయల నుండి కోటి రూపాయల వరకు కూడా రుణాలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలు తమ రుణ వాయిదాలు సవ్యంగా చెల్లించేలా అవగాహన కల్పించాలని అన్నారు. బంగారు భవిష్యత్తు ఉన్న యువత గంజాయి వంటి మత్తు పదార్థాల వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త పడేలా మహిళా సంఘ సమావేశాల్లో తల్లులకు అవగాహన కల్పించాలని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఇప్పటి వరకు సుమారు ఐదు వేల నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పించి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ప్లేస్ మెంట్ కూడా కల్పించడం జరిగిందని అన్నారు. నిరుద్యోగులకు ఉపకరించే పి ఎం ఇ జి పి , వీధి వ్యాపారులకు ఆర్థిక చేయూత నందించే పి ఎం స్వనిధి తదితర పథకాలపై మరింత అవగాహన పెంపొందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 284 స్వశక్తి సంఘాలకు 28 కోట్ల 9 లక్షల రూపాయలు , పి ఎం స్వ నిధి కింద 13 వేల 503 మంది వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల స్థాపనను కూడా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , సి ఓ లు శమంత , ఊర్మిళ , శ్వేత , ప్రియ దర్శిని తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం.



**మహబూబాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేతల సన్నాహక సమావేశం.**

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్.**

**మహబూబాబాద్ / జనవరి 24 / అక్షరం న్యూస్ - :**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ హాజరయ్యారు. అలాగే మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ .భూక్య మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ , మహాబాద్ డి సి సి అధ్యక్షురాలు భుక్యా ఉమా మురళి, మాజీ డీసీసీ భరత్ చంద్ర రెడ్డి తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ బలంగా పోటీ చేయాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.





సమావేశంలో ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## వీధిదీపాలతో ముస్తాబైన వేంపేట్ గ్రామం



**జగిత్యాల/మెట్ పల్లి/జనవరి 24/ అక్షరం న్యూస్:**

మండలం లోని వేంపేట్ గ్రామ పరిధి లో పనిచేయని వీధిదీపాల స్థానంలో నూతన వీధిదీపాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో చాలాకాలంగా వీధిదీపాల సమస్య ఉండటంతో రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు.

ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరించడం అభినందనీయమని గ్రామ ప్రజలు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రాచారి దశకంత రాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్, నలిమెల అంజిరెడ్డి, గోరుమంతుల రఘు, మారంపెల్లి లత రమేష్, బక్కి సోని కళ్యాణ్ పాల్గొన్నారు.

అలాగే గ్రామ పెద్దలు శ్రీరాముల పురుషోత్తం, ఎలేటి చిన్నముత్యం రెడ్డి, కొట్టాల శ్రీనివాస్ రెడ్డి, ఇప్ప జలంధర్, బింగి గంగాధర్, న్యావతాబాద్ రమేష్, ఎలేటి వినోద్ రెడ్డి, డాక్టర్ రమేష్, చిట్యాల ఉదయ్, పంచాయతీ కారోబార్ భూమాచారి, ఎలక్ట్రీషియన్ దినేష్, వర్కర్ రాజం తదితరులు హాజరయ్యారు.

గ్రామ అభివృద్ధికి పాలకవర్గం తీసుకుంటున్న చర్యలతో ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

## బాధ్యతాయుతమైన ఓటరుతోనే బలమైన ప్రజాస్వామ్యం.

**-- బీఎల్ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం.**



**జగిత్యాల/ మెట్‌పల్లి/జనవరి 24/ అక్షరం న్యూస్:**

ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, బాధ్యతాయుతమైన ఓటర్లతోనే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని బూత్ లెవల్ ఆఫీసర్ల (బీఎల్ఓ) రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం అన్నారు. జనవరి 25న నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించడమున్న ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం స్థాపించబడిన సందర్భంగా 2011 నుంచి ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు.

"ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు, అది ప్రతి భారత పౌరుడి బాధ్యత. మనం వేసే ఒక్క ఓటు దేశ పాలన దిశను నిర్ణయిస్తుంది. ఓటు వేయకపోవడం అంటే ప్రజాస్వామ్యానికి మన వంతు బాధ్యతను విస్మరించినట్లే," అని ఆమె స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బూత్ లెవల్ ఆఫీసర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని నజీమా బేగం కొనియాడారు. ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు చేయడం, అర్హులైన యువతను ఓటర్లుగా చేర్చడం, ఓటరు జాబితాలో సవరణలు చేయడం వంటి బాధ్యతలను బీఎల్ఓలు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. "ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్న మూలస్తంభాలు బీఎల్ఓలే," అని ఆమె అన్నారు. యువ ఓటర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి. ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మంచి పాలనకు మార్గం సుగమమవుతుంది," అని పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలు, మండలాలు, గ్రామస్థాయిలో ఓటరు నమోదు శిబిరాలు, అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాలు ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని అభిప్రాయపడ్డారు. చివరగా ఆమె మాట్లాడుతూ, 'బాధ్యతాయుతమైన ఓటరు ఉన్నప్పుడే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యం. ప్రతి ఒక్కరూ తమ ఓటు విలువను గుర్తించి దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి," అని పిలుపునిచ్చారు.

## దేశవ్యాప్త పులుల అంచనా సర్వే ప్రారంభం.

**రాయికల్ రేంజ్ పరిధిలో గణన కొనసాగింపు.**

జగిత్యాల / జనవరి 24/ అక్షరం న్యూస్:

పతీ నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే దేశవ్యాప్త పులుల అంచనా సర్వే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ -- 2026 కార్యక్రమం జనవరి 20 నుంచి 25 వరకు జరగనుంది. ఈ సర్వేలో భాగంగా రాయికల్ అటవీ రేంజ్ పరిధిలో గణన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

రాయికల్ రేంజ్ అటవీ క్షేత్రాధికారి భూమేష్ ఆధ్వర్యంలో చింతలూరు సెక్షన్ పరిధిలోని కొత్తపేట బీట్ ప్రాంతంలో అటవీ బీట్ అధికారి చంద్రశేఖర్, బేస్ క్యాంపు వాచర్ లక్ష్మణ్ లు జంతు గణన చేపడుతున్నారు. ఈ సర్వేలో భాగంగాజనవరి 20 నుంచి 22 వరకు శాకాహార జంతువుల గణన జనవరి 23 నుంచి 25 వరకు మాంసాహార జంతువుల గణననిర్వహించనున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. జంతువుల ఉనికిని పాదముద్రలు, విసర్జన (స్కాట్) వంటి ఆధారాల ద్వారా గుర్తించి అంచనా వేస్తారని తెలిపారు. ఈ సర్వే ద్వారా అటవీ ప్రాంతాల్లోని వన్యప్రాణుల సంఖ్యపై స్పష్టమైన సమాచారం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.



# మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థుల ఆట షురూ.

**జగిత్యాల/మెట్ పల్లి/జనవరి 24/అక్షరం న్యూస్:**

మెట్ పల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్?కు ముందే అభ్యర్థుల ఆట మొదలైపోయింది. గెలుపే లక్ష్యంగా కొందరు అభ్యర్థులు రాజకీయ మైండ్ గేమ్?కు తెరలేపగా, మరికొందరు ఓటర్ మహాశయుల కోసం గల్లీ గల్లీ తిరుగుతూ వెతుకులాటకు దిగారు.

ప్రతి వార్డులోనూ ఆశావాహులు తమ బలాబలాలను అంచనా వేసుకుంటూ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇంటింటి ప్రచారం, ఆప్యాయంగా పలకరింపులు, సమస్యలపై హామీలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. “మా అభ్యర్థే సరైనవాడు” అన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి టీ స్టాల్స్ వరకూ వినిపిస్తోంది.

ఇక గెలుపు కోసం కొందరు అభ్యర్థులు పరోక్ష వ్యూహాలకు దిగుతున్నారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. పంపిణీలపై రాయబారాలు, అనుచరుల ద్వారా మంతనాలు, కీలక ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తే ఇలాంటి ప్రయత్నాలకు అడ్డుకట్ట పడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఒకవైపు అధికార పార్టీ, మరోవైపు ప్రతిపక్షాలు తమ బలాన్ని చూపేందుకు రంగంలోకి దిగడంతో పోటీ మరింత రసవత్తరంగా మారింది. అభ్యర్థుల మధ్య మాటల యుద్ధం కూడా మొదలవుతుండటంతో రానున్న రోజుల్లో మెట్పల్లి రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి.

మొత్తానికి మెట్పల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ఈసారి కేవలం ఓటింగ్?కే పరిమితం కాకుండా, వ్యూహాలు--ప్రతివ్యూహాలు, ప్రచారాలు--ప్రతిచర్చలతో ఆసక్తికరంగా సాగనున్నాయన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.




## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**
**రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం/ జనవరి 24/అక్షరం న్యూస్ - :**

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.



రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైయినేజీ, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధి దీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.

మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మసీదు పరిసరాల ప్రాంతాల్లో కుక్కలకు, కోతులకు ఎట్టి పరిస్థితుల్లో ఆహారం పెట్టవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు.

షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, పోలీస్ సిఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు,

ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కోసం క్రీడలు దోహదపడతాయి

**ఉల్లాసభరితంగా రెండో రోజు క్రీడలు**
**ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్**







**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం/ జనవరి 24/అక్షరం న్యూస్ - :**

కిన్నెరసాని క్రీడా మైదానంలో రెండో రోజు క్రీడలు ఉల్లాసభరితంగా నిర్వహించారు క్రీడలను భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మీ రాహుల్ ప్రారంభించారు. శనివారం కిన్నెరసాని క్రీడా మైదానంలో గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం , ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండవ రోజు క్రీడా పోటీలను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఘనంగా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో బిజి బిజి గా ఉంటూ గిరిజన విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కోసం ఈ క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు ఆడిన ఆటలు అందరిని ఆకర్షించాయని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనేది నేడు జరిగిన ఆటలే నిదర్శనమని అన్నారు. అందరితో కలిసి ఆటవిడుపుగా సరదాగా ఆడటం మనసుకు చాలా ఉల్లాసం కలిగిందని, ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరూ కలిసి వారికి నచ్చిన క్రీడలలో పాల్గొని ప్రతి ఒక్కరు గెలవాలని తపనతోనే ఆడారని అన్నారు.

ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ భద్రాచలం డిప్యూట్ డైరెక్టర్ అశోక్ క్రీడాకారులను ఉత్సాపరిచారని, మానసిక శారీరక ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు, మానసిక ఉల్లాసం కొరకు ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు చేపట్టిన నుండి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడుతున్నానని, జాతీయస్థాయిలో గిరిజన విద్యార్థులు క్రీడలో రాణించడానికి నా వంతు సహకారం అందిస్తున్నానని, ఉద్యోగులను ఉత్సాపరడం కోసం ఈ క్రీడలు నిర్వహించానని, వారితోపాటు క్రీడలలో పాల్గొనడం వలన నేను చదువుకున్న రోజులు గుర్తుకు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం వలన ఈ క్రీడలు విజయవంతం అయ్యాయని అందుకు సహకరించిన క్రింది స్థాయి సిబ్బందిని మొదలుకొని పై స్థాయి వరకు అందరికీ అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

వివిధ క్రీడలలో గెలుపొందిన పురుషులు, మహిళలు వాలీబాల్ లో పురుషులలో మొదటి బహుమతి, టీం-బి భద్రాచలం టీం సి ద్వితీయ బహుమతి. మహిళలో ప్రథమ బహుమతి దమ్ముపేట బి టీం, ద్వితీయ బహుమతి ఏ- టీం. టెన్నికాయిట్ లో ప్రథమ బహుమతి భద్రాచలం బీ టీం పురుషులు, ద్వితీయ బహుమతి ఖమ్మం బి టీం,

50 మీటర్ల రన్ పురుషులు మొదటి స్థానం దశరథ్, రెండవ బి సేన ఖమ్మం, 3వ స్థానం, రాకేష్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి విజయలక్ష్మి, భద్రాద్రి మరియు ఖమ్మం ఏసిఎంఓ లు రాములు, కె.రమేష్, దమ్మపేట ఏటీడీవో చంద్ర మోహన్,ఇల్లందు భారతి దేవి, వైరా పి రమేష్,ఖమ్మం సత్యవతి, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, సహచర ఏఎస్ఓ లు కె.వెంకట్ నారాయణ, ఎస్ నాగేశ్వరరావు, పిజి హెచ్ఎం లు, ఉపాధ్యాయులు, పిడి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హరిత

**కుమురంభీం ఆసిఫాబాద్ /కాగజ్నగర్ /జనవరి 24 /అక్షరం న్యూస్ -**



ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. శనివారం మండలంలోని గన్నారం గ్రామంలో ఉన్న తెలంగాణ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, బోధనా విధానంపై విద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం పాఠశాలలోని వంటశాలను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్న తీరును, ఆహారం తయారీలో ఉపయోగిస్తున్న కూరగాయలు, నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆహారం తయారు చేసే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా ఆరోగ్య నియమాలు పాటించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా పర్యవేక్షించాలని ప్రిన్సిపాల్?కు సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వసతులు కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.

## యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలి

**మనుబోతుల సాయి దీప్తి.**
**కాంగ్రెస్ పార్టీ నుండి 56వ డివిజన్ టికెట్ ఆశిస్తూన్న మనుబోతుల సాయి దీప్తి.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 24 / అక్షరం న్యూస్ -:**

యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలని కోరుతూ కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి 56వ డివిజన్ టికెట్ ఆశిస్తూ మనుబోతుల సాయి దీప్తి(ఎం టెక్) చదువుకున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా బరిలోకి దిగబోతున్నారు.

కాంగ్రెస్ పార్టీ తమకు అవకాశం కల్పించాలని కోరారు,

రాహుల్ గాంధీ, ‘సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు గుర్తు చేసారు,

కాంగ్రెస్ పార్టీ పెద్దలు 56వ డివిజన్ టికెట్ వారికి కేటాయించి కాంగ్రెస్ యువతకు రాజకీయాల్లో పెద్ద పీట వేస్తున్నట్టు ప్రజలకు తెలియజేయాలనీ కోరారు. తమకు టికెట్ ఇస్తే కార్పొరేటర్ గా గెలిచి డివిజన్ ప్రజలకు నిస్వార్థ సేవను అందించి కాంగ్రెస్ పార్టీ కి మంచి పేరు తెస్తానని మనుబోతుల సాయి దీప్తి అన్నారు.

## పత్రికలు ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి : డాక్టర్ నయిమ్ ఖురేషి.

**అక్షరం తెలుగు దినపత్రిక -2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ నయిమ్ ఖురేషి.**




**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం/ జనవరి 24/అక్షరం న్యూస్ - :**

పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని, ప్రజల సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి దోహదపడేలా వార్తలు ఉండాలని డాక్టర్ నయిమ్ ఖురేషి అన్నారు.

శనివారం కొత్తగూడెంలోని ఓల్డ్ డిపో వద్ద గల వారి కార్యాలయం లో అక్షరం పత్రిక ఎడిటర్ మరియు ఛైర్మెన్ షేక్ యాకుబ్ పాషా తో కలిసి అక్షరం తెలుగు దినపత్రిక --2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నయిమ్ ఖురేషి మాట్లాడుతూ అక్షరం దినపత్రిక ప్రజా సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారంలో ముందుండటం అభినందనీయమని తెలిపారు. పత్రికలు సమాజానికి అవసరమైన అవగాహన కల్పించే వార్తలను ప్రచురిస్తూ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఘర్ కార్యదర్శి షరీఫ్, శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, జహీర్ అలీ, జుబేద్ ఆలం, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఎండీ కరీం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానం

**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం/ జనవరి 24/అక్షరం న్యూస్ - :**



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో (5, 6,7,8,9వ తరగతుల) ప్రవేశల గడువు పొడిగించనైనదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల స్కూల్లో 5వ తరగతిలో ప్రవేశానికి, 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల ధరఖాస్తుల గడువు ఈనెల తేది. 25-01-2026 వరకు పొడిగించడం జరిగినదని, కావున ఆసక్తి గల విద్యార్దులు తమ సమీపములోని మీసేవ కేంద్రాల ద్వారా లేదా అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలుపుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

# అవయవదానం మహాదానం..!



- హుజురాబాద్ ఏసీపీ మాధవి
- తన కుటుంబం కూడా దానం చేస్తుందని ప్రకటించిన ఏసీపీ
- నేత్రదాత కుటుంబాన్ని శాలువాతో సత్కరించిన ఏసిపి

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మనిషి ఈ లోకం విడిచిపోతే అంతం అనుకుంటారౌ

కానీ, అవయవ దానంతో అదే జీవితం మరికొందరిలో పునర్జన్మ పొందుతుందని హుజూరాబాద్ ఏసీపీ మాధవి స్పష్టంగా చెప్పారు. హుజూరాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో నివసించే ముషం జయలక్ష్మి ఈ నెల 14న మృతి చెందగా, కుటుంబ సభ్యుల సాహసోపేత నిర్ణయంతో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపారు. ఈ సందర్భంగా శనివారం జయలక్ష్మి స్వగృహంలో నిర్వహించిన నేత్రదాత సంస్మరణ సభలో ఏసీపీ మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

నేత్రదాత కుటుంబాన్ని అభినందిస్తూ...

"ఈ కుటుంబం సమాజానికి స్ఫూర్తిగా నిలిచింది. ఇప్పటికే నానమ్మ కనకమ్మ, అమ్మమ్మ మిట్టపల్లి పోషమ్మ తమ నేత్రాలను దానం చేశారు. ఇప్పుడు తల్లి జయలక్ష్మి కూడా అదే బాటలో నడవడం అత్యంత అభినందనీయం" అని కొనియాడారు. కుటుంబంలో కష్టం వస్తె తట్టుకోవడం చాలా కష్టమని భావోద్వేగానికి గురయ్యారు. ఏసీపీ కూడా ఒక కీలక నిర్ణయాన్ని సభాముఖంగా ప్రకటించారు. "నేను, నా కుటుంబం కూడా మరణానంతరం నేత్ర, అవయవ దానం చేయాలని ఎప్పుడో నిర్ణయం తీసుకున్నాం. అవయవ దానంకు మించిన దానం ఈ లోకంలో మరొకటి లేదు" అని తెలిపారు. అవయవ దానంపై ఉన్న అపోహలు, అనుమానాలను వీడాలని కోరిన ఏసీపీ మాధవి, "బాహ్య శరీరంకంటే మనసు గొప్పది. మనం ఈ లోకం విడిచిపోయినా మన అవయవాలు మరో ఎనిమిది మందికి పునర్జన్మనిస్తాయి. మన అవయవాలు సజీవంగా జీవిస్తూనే ఉంటాయి. ఇది దేవుడు మనకు ఇచ్చిన గొప్ప అవకాశం" అంటూ భావోద్వేగంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నేత్ర, అవయవ, దేహదానాలపై అవగాహన కల్పించారు. నేత్రదాత కుటుంబ సభ్యులు భర్త జగన్, కుమారుడు కృష్ణ, నేత్రదానం ప్రక్రియను నిర్వహించిన ముషం వెంకన్నలను సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి బీస్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు తదితరులు అభినందించారు. నేత్రదాత కుటుంబ సభ్యులను ఏసీపీ మాధవి స్వయంగా శాలువాలతో సత్కరించారు.

# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



రామగిరి( పెద్దపల్లి జిల్లా) జనవరి 24 అక్షరం న్యూస్:

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో శనివారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస?టు జియం బండి సత్య నారాయణ, లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సెంటినరీ కాలనీలో గల పాడైపోయిన నీటి బోర్లను మరమ్మత్తు చేయించడం, సెంటినరీ కాలనీ లో పాడైపోయిన అంతర్గత రోడ్లను కార్పొరేట్ కార్యాలయం లో మాట్లాడి రోడ్లను మరమ్మత్తు చేయడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టీస్ కొరకు సింథటిక్ పిచ్ ను ఏర్పాటు చేయడం, సిహెచ్పి కి ఉద్యోగులు వెళ్లే దారిలో గల మట్టి రోడ్డును సిసి లేదా బిటి రోడ్ వేయించడం, డిపార్ట్మెంటులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు 26 జనవరి, 15 ఆగస్టు, సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ఉత్తమ ఉద్యోగి అవార్డు ఇవ్వడం, అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో, క్వారీ లో దుమ్ము రాకుండా వాటర్ స్ప్రింక్లర్ సిస్టంను ఏర్పాటు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని లో ఎఫ్ బి ఎల్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఎస్కావేషన్ గ్రేడ్ కల్పించడం , స్విమ్మింగ్ పూల్ కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడం, సీ2 క్వార్టర్స్ వైపు గేట్ అమర్చడం, స్విమ్మింగ్ పూల్ లో ఇంటర్నల్ డ్రైనేజ్ గాడ్స్ ఏర్పాటు చేయడం, కోల్ కన్వేర్ వెంబడి వాటర్ స్ప్రే చేయడానికి ఎంసిసి సంపులో నీరు ఉండే విధంగా చూడడం, ఓసిపి-1, ఓసిపి-2 ఉపరితల గనులలో డంపర్లు, గ్రేడర్లల తో పాటు అన్ని యంత్రాలలో వేసవికాలం ఏసీలు పనిచేసే విధంగా చూడడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు రామారావు, సాయికృష్ణ, శ్రీనివాస్ రావు, ఎస్వోటుజిఎం యం. ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఐ ఇ డిజియం బి.టి. మురళీ కృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, సిహెచ్పి డిజియం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు సునీల్ ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయన చూపు ఇద్దరికి వెలుగులు..!

- అకాల మరణంలోనూ అమరమైన దేవేందర్ సంకల్పం
- దేవేందర్ నేత్రాలను దానం చేసిన కుటుంబం
- పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, గ్రామ సర్పంచ్ టి.సుజాత తిరుపతి
- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మంథని మండలం ధర్మారం--గద్దలపల్లి గ్రామానికి చెందిన రాయినేని దేవేందర్ (34) అకాల మరణౌ ఆ కుటుంబాన్ని విషాదంలో ముంచినా, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపింది. దేవేందర్ చూపు సజీవంగా ఈ లోకాన్ని మరో ఇద్దరి దేహం ద్వారా చూస్తూనే ఉన్నాయి. ఈ నెల 23న మంథని మండలం సిరిపురం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన దేవేందర్, తన మరణానంతరం కూడా సమాజానికి సేవ చేయాలన్న ఆశయాన్ని కార్యరూపం దాల్చాడు. జీవితం ముగిసినా దేవేందర్ చూపు ఆగలేదు. ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపుతూౌ నేత్రదానం విలువను సమాజానికి చాటుతూౌ దేవేందర్ అమరుడయ్యాడు.

### ఆదర్శవంతమైన నిర్ణయం...

మెడికల్ రెప్రజెంటేటివ్‌గా పనిచేస్తూ సామాజిక స్పృహ కలిగిన దేవేందర్, ఇటీవలే భార్య శృతితో కలిసి తమ మరణానంతరం నేత్ర--అవయవ దానం చేస్తామని దంపతులిద్దరూ ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు.

### పుట్టెడు దుఃఖంలోనూ నేత్రదానం...

దేవేందర్ నిర్ణయించుకున్న సంకల్పాన్ని గుర్తు చేసుకున్న కుటుంబ సభ్యులు, పుట్టెడు దుఃఖంలోనూ ఆయన నేత్రాలను దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. శనివారం దేవేందర్ స్వగ్రామంలోని నివాసంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్?స్టిట్యూట్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను సేకరించారు. అనంతరం వాటిని హైదరాబాద్?లోని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్?స్టిట్యూట్?కు తరలించారు. ఈ కార్నియాల ద్వారా ఇద్దరు అంధులకు చూపు రానుంది. నేత్రదాత శవయాత్రకు బంధువులు, గ్రామస్థులు భారీగా తరలివచ్చారు.

### గ్రామానికి, సమాజానికి దేవేందర్ ఆశయం స్ఫూర్తి...

దేవేందర్ అకాల మరణంతో భార్య శృతి, తండ్రి గట్టయ్య, కుమారులు వివీన్ వర్మ, శ్రవీన్ వర్మ, అక్క బావ స్వప్న - రాజ్ కుమార్, అత్తమామ బద్దె శారద - సుధాకర్, మామ అల్లం సతీష్ తోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ, సమాజ హితం కోసం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామానికే కాదు, సమాజానికి కూడా స్ఫూర్తిగా నిలిచింది. 'మరణానంతరం కూడా మనం ఎవరికైనా ఉపయోగపడాలి' అన్న దేవేందర్ ఆలోచనౌ ఆయన జీవితం ముగిసిన తర్వాత మరింత బలంగా వినిపిస్తోంది.

### కుటుంబాన్ని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్...

దేవేందర్ పార్థీవదేహాన్ని మంథని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, గ్రామ సర్పంచ్ టి. సుజాత తిరుపతి సందర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. విషాదంలోనూ మానవత్వానికి పెద్దపీట వేసిన కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు అభినందించారు. దేవేందర్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# నాగేపల్లి లో విద్యుత్ సమస్యలపై ప్రజా బాట




రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 24 అక్షరం న్యూస్:

రామగిరి మండల నాగేపల్లి గ్రామంలో శనివారం విద్యుత్ సమస్యలపై సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో రామగిరి మండల ఏఈ సబ్ ఇన్స్పెక్టర్ ఇతర అధికారులతో కలిసి గ్రామంలో తిరుగుతూ విద్యుత్ లు పోల్స్ విరిగిన పోలు ఇతర సమస్యలపై గ్రామంలో ప్రజాబట్ట కార్యక్రమం ద్వారా తెలుసుకోవడం జరిగింది. త్వరలోనే వాటికి పరిష్కారం చేస్తానని తెలిపారు. అనంతరం నాగేపల్లి గ్రామానికి 4 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా లబ్ధిదారులకు పత్రాలు సర్పంచ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ యాసం సతీష్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పందుల సోము, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజమల్లు, ఈదునూరి విజయ, పోలు రమేష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై దృష్టి సారిద్దాం...అందరి సహకారం అవసరం

- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 24 అక్షరం న్యూస్:

గ్రామభివృద్ధిపై దృష్టి సారిద్దాం...అందరి సహకారం అవసరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొట్టమొదటి గ్రామసభ జరిగింది. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతోపాటు స్థానిక అన్ని పార్టీల రాజకీయ నాయకులు కూడా అభివృద్ధిలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో కావలసిన సిమెంటు రోడ్లు డ్రైనేజీలు ఇతర సమస్యలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, ఏ.ఈ.ఓ గుడికందుల అరవింద్, జీపీఓ వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్.పీ కర్రవుల నవ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్, ఏ.ఎన్.ఎం గడ్డం సునీత పాల్గొన్నారు.

# ఆంగ్ల ఒలింపియాడ్ లో ద్వితీయ బహుమతి సాధించిన వై రక్షిత



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ "ఎల్టా"ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లో అనురాగ్ యూనివర్సిటీ , హైద్రాబాద్ లో శనివారం నిర్వహించిన ఆంగ్లం ఒలింపియాడ్ జూనియర్స్ విభాగంలో లింగాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని వై.రక్షిత ద్వితీయ స్థానంలో రాణించి 5000 రూపాయల నగదు తో పాటు ప్రశంస పత్రశీ, జ్ఞాపిక ముఖ్య అతిథి ఏస్.సి.ఇ.ఆర్.టి. కన్వీనర్ మంగారెడ్డి , ఎల్టా స్టేట్ ప్రెసిడెంట్, సెక్రటరీ టి. వి.రావు, వినయదర్ రాజు ద్వారా పొందింది. రాష్ట్ర స్థాయిలో రాణించిన రక్షితను జిల్లా విద్యాధికారి జి. శారద, ఏ. ఎం. ఓ. డాక్టర్ పీ. ఎం షేక్ " ఎల్టా "పెద్దపల్లి జిల్లా వ్యవస్థాపకులు గడ్డం జగదీశ్వర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి వి. అశోక్, డి. నాగరాజు. ప్రిన్సిపాల్ సదానందం , గైడ్ టీచర్ నాగవేణి, జగదీశ్వర్, పాటశాల ఉపాధ్యాయులు రక్షితను అభినందించారు.

# టిజిఎస్పి 8వ బెటాలియన్ కమాండెంట్ ఎం. రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



కొండాపూర్ డివిజన్ కొండాపూర్ టిజిఎస్పి 8వ బెటాలియన్ కమాండెంట్ ఎం. రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 08 మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టుల లొంగుబాటు

- కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా ఎదుట లొంగుబాటు
- లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం.

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు శనివారం రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగి పోయారు. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహాకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు.



### లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు:

లొంగిపోయిన ఎనిమిది మంది వ్యక్తులు మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ వంటి విభాగాల్లో క్రియాశీలకంగా పని చేశారు. వీరు ప్రధానంగా ఛత్తీస్?గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.



1. ధర్మాజీ శ్రీకాంత్, తండ్రి: భీమయ్య, వయస్సు: 33 సంవత్సరాలు, ప్రస్తుతం నివాసం: ఇటీక్యాల గ్రాశూ చీ/శీ చెగ్యాం గ్రామం, వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా.

2019 నుండి జూ× (మావోయిస్టు) కోరియర్?గా పనిచేశాడు. 2024లో వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు అయ్యాడు. జైలు నుండి విడుదలైన అనంతరం మళ్లీ తిరిగి ఛత్తీస్?గఢ్?లో పార్టీలో చేరి, పార్టీ మెంబర్?గా ప్రమోషన్ పొందాడు. కంకనాల రాజిరెడ్డి, ఆజాద్, దామోదర్ వంటి సీనియర్ మావోయిస్టు నాయకులకు కొరియర్?గా పనిచేశాడు.

2. పొడియం కాములు, వయస్సు: 30 సంవత్సరాలు, మిలీషియా కమాండర్. స్థానిక మిలీషియా సమీకరణ మరియు నాయకత్వంలో కీలక పాత్ర పోషించాడు. 2024 లో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ అయినాడు, మరల 2025 లో విడుదలై తన కార్యకలాపాలను కొనసాగించాడు.

3. ముడియం జోగ, , వయస్సు: 25 సంవత్సరాలు, చైతన్య నాట్య మండలితో సంబంధం కలిగి, సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.

4. కుంజం లక్కె (స్త్రీ), వయస్సు: 23 సంవత్సరాలు, పార్టీ మెంబర్. భద్రు ఆధ్వర్యంలో పనిచేసింది. ఆంధ్రి ఎన్?కౌంటర్?లో తప్పించుకుంది. ఆ ఎన్?కౌంటర్?లో వరంగల్?కు చెందిన మాచెర్ల యేసోబు ఏ జగన్ (=జవీ) చనిపోయాడు.

5. మోదం భీమ, వయస్సు:30 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. మావోయిస్టు కి స్థానిక సహాయక కార్యకలాపాల్లో పాల్గొన్నాడు.

6. కుంజం ఉంగా, వయస్సు:28 సంవత్సరాలు, ±ూణ కమాండర్. స్థానిక గూడాచర్య సమాచారం సేకరణ మరియు లాజిస్టిక్స్ బాధ్యతలు నిర్వహించాడు.

7. ముడికం సుక్రం, వయస్సు:25 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. స్థానిక ప్రాంత కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నాడు.

8. ముడియం మంగు, వయస్సు:50 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు, జంగిల్ కమిటీ.

శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణ కి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛతీస్ ఘడ్ రాష్ట్రం , బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారు.

### మీ ఊరికి రండి! మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం!!

రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన ప్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్దికి తోడ్పడాలని కోరుతున్నాము. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నీవిధాల తోడ్పాటును అందిస్తుంది. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నాం. ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదు. అజ్ఞాతం లో ఉన్న అదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం.

### పోరు వద్దు!! - ఊరు ముద్దు!!

ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! – జనజీవన ప్రవంతిలో కలవండి!!ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి మధ్య క్రికెట్ పోటీలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక శాతవాహన యూనివర్సిటీ పీజీ కాలేజ్ గ్రౌండ్ లో గోదావరిఖని న్యాయవాదులకు, గోదావరిఖని జ్యుడిషియల్ ఎంప్లాయిస్ స్టాఫ్ మధ్య హోరాహోరీ క్రికెట్ మ్యాచ్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ డాక్టర్ శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు సరియైన న్యాయాన్ని అందించే వీలు ఉంటుంది అని తెలియజేశారు. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కోర్టు సిబ్బంది జట్టు మొదట బ్యాటింగ్ చేపట్టిన న్యాయవాద జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 67 పరుగులు చేయగా బ్యాటింగ్ చేపట్టిన కోర్టు స్టాఫ్ జట్టు ఆరు ఓవర్లు ముగిసేలోపు విజయాన్ని సాధించింది ఈ మ్యాచ్ లో న్యాయవాద జట్టుకు రామటెంకి శ్రీనివాస్ కోర్టు స్టాఫ్ సిబ్బంది జట్టు కెప్టెన్ గా వేణు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ జీవన్ సూరజ్ సింగ్ మరియు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట్ సచిన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్ కోశాధికారి ఎండి ఉమర్ క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శోభారాణి ఏ జి పి శాంతన్ కుమార్ సీనియర్ న్యాయవాదులు కొత్త కాపు సుధాకర్ రెడ్డి పెట్టం శ్రీనివాస్ చందాల శైలజ పంగ శంకర్ రామటెంకీ శ్రీనివాస్ గుర్రాల రాజేందర్ ఆసంపల్లి రవీందర్ కోర్టు సిబ్బంది జూనియర్ సీనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పోతుగల్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి –24(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామానికి చెందిన బాధితులకు శని వారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ల చేతుల మీదుగా లబ్ధిదారులు అయిన చెక్కపెల్లి రామకృష్ణ కు రూ. 60,000 వేల – రూపాయల విలువ గల చెక్కు మర్రిపెల్లి లక్ష్మి రూ. 25,000 వేల రూపాయలు, మర్రిపెల్లి మధు రూ. 22,000 వేల రూపాయల చెక్కు, మాచర్ల రాఖేష్ రూ. 30,000 వేల రూపాయల విలువ గల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారుమాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్? ఫండ్? నిధులు అందిస్తున్నారన్నారు.లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ–శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమేని రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, తోట ధర్మేందర్, మామిండ్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కేసుగాని చంద్రమౌళి, రమేష్ రావు, వెంకటేష్, హరిబాబు, శ్రీనివాస్, దేవయ్య, గ్రామ కుల ప్రముఖులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థను అధోగతి పాలు చేసింది బిఆర్ఎస్ పార్టీ.. ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సంస్థను అధోగతి పాలు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని, కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లోకి నెట్టిన ఘనత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ దని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. 2014 నుండి ఎంక్వైరీ కమిషన్ వేసి సింగరేణి సంస్థను దోచుకున్నది ఎవరో తేల్చుకుందామని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. భూగర్భ గనులను పాతర పెట్టి రామగుండం ఊరు మధ్యలో ఉపరితల గనులను తెరిచి ఊరిని బొందల గడ్డగా మార్చారని ఆయన సహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. నియోజకవర్గానికి కొత్త విద్యుత్తు పరిశ్రమలను తీసుకువస్తే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రేట్ల పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణి సంస్థను విస్తృత పరుస్తున్న కాంగ్రెస్ నాయకులపై చౌకబారు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్పతనం మొదలైందని, అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు పద్ధతి మార్చుకోవాలని... లేని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కాల్వ లింగస్వామి మారెల్లి రాజిరెడ్డి మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులున్నారు

## పోతుగల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి –24(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముస్తాబాద్ మండల వైద్యాధికారిణి డాక్టర్ అఫీజ ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ 120 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ పంపిణీ చేశారు . టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొనట కొరకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా .రజిత పిలుపు మేరకు ,స్థానిక పీపుల్స్ ఆసుపత్రి వైద్యులు చింతోజుశంకర్ 60 అశ్విని హాస్పిటల్, ఎల్లారెడ్డిపేట్ వైద్యులు సత్యనారాయణ 60 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల రూ 600 రూపాయల విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డా . అఫీజ తెలిపారు . ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టి ఎస్, టీబి నోడల్ ప్రసాద్, పి హెచ్ ఎన్ జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్-2026 క్రీడలు ప్రారంభం..



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి–24(అక్షరం న్యూస్)

యువత నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2026 సిఎం కప్ క్రీడలను శనివారం సీఎం కప్ గ్రామస్థాయి పోటీలుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవునూరు లో సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలను ఆవునూరు గ్రామ సర్పంచ్ నక్క దాసరి రవి తుర్కపల్లి గ్రామ సర్పంచ్ రోడ్డ భాగ్యమ్మ భాను రామలక్ష్మణ పల్లె సర్పంచ్ ఎల్లవ్వ ఎల్లయ్య లు ప్రారంభించారు పోటీలలో గెలుపొందిన క్రీడాకారిణి క్రీడాకారులు మండల స్థాయిలో రాణించి గ్రామస్థాయి పేరును నిలబెట్టాలని కోరారుక్రీడలతో యువతకు దృఢత్వం, మానసికొల్లాన్నిస్తాయన్నారు. ఆటల్లో తమ సత్తాను చాటాలన్నారు ఈ కార్యక్రమంలో ఆవునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడం మనోహర్ ఆవునూరు గ్రామ ఉపసర్పంచ్ నక్కల రాజు ఆవునూరు తుర్కపల్లి రామలక్షణపల్లె గ్రామ పంచాయతి కార్యదర్శులు, ఉపసర్పంచులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి........

- **రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం అభివృద్ధి మరియు గౌరవ రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ చేస్తున్న ప్రజాసేవకు అభివృద్ధికి ఆకర్షితులై రామగుండం మున్సిపల్ పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీకు చెందిన దండు రవీందర్, కాషా వీణ రాజయ్య, మరియు వారితో పాటు 25 మంది నాయకులు శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో శనివారం క్యాంపు కార్యాలయంలో మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మరియు అధ్యక్షులు ఓర్సు అనిల్, డివిజన్ ఇంచార్జ్ మేకల పోచం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎస్ రాజ్ ఠాగూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వం పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వాన్ని ఏర్పరచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్నర కాలంలోనే ప్రజల ఆశలను అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలు పరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలన కొనసాగుతున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురుగమన దిశగా నడిపిస్తున్నారని అలాగే గతంలో ఎన్నడు లేని విధంగా రామగుండం నియోజకవర్గం లో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు.గత పాలకులు రామగుండం నియోజకవర్గాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక రామగుండం నియోజవర్గంలో సుందరంగా మారుస్తున్నామని వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతల రాజేష్ మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు మహిళా నాయకురాలు సోషల్ మీడియా తదితరులు ఉన్నారు



# ప్రభుత్వ ఆసుపత్రిలో యూరాలజీ సేవలు

- **మూత్రపిండ వ్యాధులకు సమగ్ర చికిత్స అందుబాటులోకి..**
- **రోగులు సద్వినియోగం చేసుకోవాలి**
- **జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 23 అక్షరం న్యూస్,

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యూరాలజీకి సంబంధించిన అత్యాధునిక వైద్య సేవలను ప్రారంభించినట్లు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. మూత్రపిండాలు, మూత్రనాళాలు, మూత్రాశయానికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న రోగులు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.యూరాలజీ విభాగం ద్వారామూత్రపిండాల్లో రాళ్లుమూత్రనాళాల్లో అడ్డంకులుమూత్రపిండ ఇన్ఫెక్షన్లుమూత్ర విసర్జనలో సమస్యలుఅత్యవసర మూత్రపిండ శస్త్రచికిత్సలువంటి వ్యాధులకు జిల్లా ఆసుపత్రిలోనే చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఒక అత్యవసర చికిత్స వివరాలను వెల్లడించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 45 సంవత్సరాల మహిళకు ఎడమవైపు మూత్రనాళంలో రాయి అడ్డుపడటంతో మూత్రపిండం తీవ్రంగా వాపుకు గురై, చీము ఏర్పడినట్లు పరీక్షల్లో తేలిందన్నారు. సమయానికి చికిత్స అందకపోతే మూత్రపిండానికి శాశ్వత నష్టం జరిగే ప్రమాదం ఉండటంతో వెంటనే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.ఆసుపత్రిలో రక్త పరీక్షలు, స్కానింగ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం డాక్టర్ విష్ణు చంద్రిక మరియు యూరాలజిస్ట్ డాక్టర్ నిశాంత్ ఆధ్వర్యంలో అత్యవసరంగా డి.జె. స్టెంటింగ్ శస్త్రచికిత్స నిర్వహించామని తెలిపారు. ఈ ఆపరేషన్ ద్వారా మూత్రపిండంలో ఏర్పడిన ఇన్ఫెక్షన్, వాపు తగ్గి రోగి ఆరోగ్యం మెరుగుపడిందన్నారు.ఇప్పటి నుంచి పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోడి.జె. స్టెంటింగ్యూరాలజీ ఎమర్జెన్సీ కేసుల నిర్వహణమూత్రపిండ వ్యాధుల నిర్ధారణశస్త్రచికిత్సల అనంతర ఫాలోఅప్‌సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరాలజీ సమస్యల కోసం ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా చికిత్స పొందవచ్చని స్పష్టం చేశారు.అదేవిధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్.ఎన్.సి.యు (నవజాత శిశు సంరక్షణ కేంద్రం), లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, 2డి ఎకో, రూట్ కెనాల్ వంటి దంత వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా ఆసుపత్రి సూపరింటెండెంట్?ను సంప్రదించవచ్చున్నారు.

# హృతిక్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/ ( అక్షరం న్యూస్) జనవరి 24:

చిల్పూర్ మండలంలో ని మల్కాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి తోకల హృతిక్ రెడ్డి ఇటీవల జర్మనీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందారు. శనివారంవరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మల్కాపూర్ గ్రామానికి చేరుకొని హృతిక్ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హృతిక్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యువ వయసులోనే హృతిక్ రెడ్డి మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఈ ఘటనను తలుచుకుంటే హృదయం కలిచివేస్తోందని అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విద్యార్థి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఈ ఘటన తీరని లోటుగా మారిందని అన్నారు, హృతిక్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచ్ లావణ్య మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మాజీ కార్పొరేటర్ మాధవి, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో విషాదం

- **తాడిచెట్టు పైనుంచి పడి బూరుగు సదయ్య అనే గీత కార్మికుడు మృతి**



పెద్దపల్లి రూరల్ జనవరి 24 అక్షరం న్యూస్ ,

పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో విషాదం చోటు చేసుకుంది బూరుగు సదయ్య అనే గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో చెట్టుపై నుండి జారి వరి పొలంలో పడిపోయాడు. పొలంలో కూరుకుపోయిన సదయ్య ఊపిరాడక అక్కడికక్కడే మరణించాడు. తోటి గీత కార్మికులు హుటాహుటిన వచ్చి సదయ్యను పొలం నుంచి బయటికి తీయగా అప్పటికే అతను మృత్యువాత పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ల

# ప్రజారోగ్యానికి పెద్దపీట మెగా వైద్య శిబిరంతో ప్రజలకు ఊరట



పెద్దపల్లి టౌన్ జనవరి 24 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని 9వ వార్డు చీకురాయి రోడ్?లో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు అడిచర్ల స్వతంత్ర కుమార్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో, మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ వంటి కీలక ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అలాగే నేత్ర వైద్య సహాయకులు బుద్దార్తి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు చేపట్టగా, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అడిచర్ల స్వతంత్ర కుమార్ మాట్లాడుతూ, 9వ వార్డులో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కంటిలో పొరలు కాటరాక్ట్ ఉన్నవారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు కూడా అందించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మ్యానేజర్ కోట కరుణాకర్, టీం లీడర్ హరీష్, క్యాంప్ కో ఆర్డినేటర్ వేముల శ్రీకాంత్, డా.ప్రకాష్?తో పాటు పలువురు వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ప్రజారోగ్యంపై బాధ్యతతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది

# వైరా క్రాంతి కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం..

- **యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని నిజాయితీగల ప్రజా ప్రతినిధులు ఎన్నుకోవాలి....**
- **నా ఓటు- నా హక్కు" అనే భావనతో ప్రతి ఎన్నికల్లో పాల్గొనాలి...**
- **ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాకుండా అది దేశ అభివృద్ధికి మన వంతు బాధ్యతగా ఉండాలి..**
- **విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత...**
- **విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ లోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన?స?స్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘాన్ని 1950లో ఏర్పాటు చేశారని ఆ తరువాత 2011 జనవరి 25 నుండి జాతీయ ఓట్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి ముఖ్యమైన బాధ్యత అని ఓటు ద్వారా మనం అర్హులైన నిజాయితీగల ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటాము. ఆ రకంగా దేశ భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని నిజాయితీగల ప్రజా ప్రతినిధులు ఎన్నుకోవాలి. “ నా ఓటు– నా హక్కు” అనే భావనతో ప్రతి ఎన్నికల్లో పాల్గొనాలి. ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాకుండా అది దేశ అభివృద్ధికి మన వంతు బాధ్యత అని అభిప్రాయపడ్డారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్య సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్, వేణు, చైతన్య అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్....

- పేదల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి పొంగులేటి
- 109 మందికి రూ.38.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తుందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ.38.70 లక్షల విలువైన చెక్కులను అందజేస్తూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### సాగు, తాగునీటిలో అగ్రగామి..

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలు, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేయాలని కోరారు.

### అంకితభావంతో పనిచేయాలి..

నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లు గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ ప్రాతినిధ్యం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల కేంద్రంలో ఎత్తుబెల్లం సందడి

- సమ్మక్క-సారలమ్మ జాతరకు సిద్ధమవుతున్న భక్తులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )జనవరి 24: గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు. ఈనెల 28నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం (బంగారం) కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. చక్కెర కిలో రూ.43కు లభిస్తుంది. బెల్లం పంచిపెట్టని వారు కొందరు చక్కెరను కూడా పంచిపెడుతున్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో కిరాణం షాప్ ల వద్ద పెద్ద ఎత్తున బెల్లం తూకాలు కొనుగోళ్లతో పండుగ వాతావరణం కనిపించింది


## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో

# కూలీగా మారిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్...

- వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి...
- నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న..
- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న





శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ

ఉన్న లోపాలను అడిగి తెలుసుకున్నారు దాంట్లో భాగంగా వారు మాకు చాలా చక్కగా ఉంది ఇట్లాంటి స్కీమ్ పెట్టడం మా అదృష్టమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ఈ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 వైరా(అక్షరం న్యూస్)

సందర్భంగా వైరా మున్సిపాలిటీ ఏడో వార్డ్





నందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతుంటే అక్కడున్న కూలీలను ఇంటి యజమానిని అడిగి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో

సందర్భంగా అక్కడ కూలీలతో కలిసి బొచ్చ మోసి కూలీగా మారిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లాలయ్య కు ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24/ వైరా (అక్షరం న్యూస్)

పెద్ద మునగాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజరాపు పెద్ద లాలయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. వారి దశ దిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను డేగల వెంకటేశ్వర్లు సోల మరికంటి ఎల్లయ్య శ్రీను తుప్పుధీ నరసింహారావు కోట బాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ దంపతులకు స్వాగతం పలికిన.. బోళ్ళ గంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 /వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారి సతీమణి శ్రీమంతి పువ్వాళ్ళ ఇందుమతి దుర్గాప్రసాద్ దంపతులు ఇటీవల కాలంలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. ఆ పర్యటనను ముగించుకొని స్వదేశానికి విచ్చేయుచున్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఇందుమతి దంపతులకు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలికారు .పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి సన్మానించి. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నారపునేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పణితి శ్రీనివాసరావు, పణితి సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## తడికమళ్ళ సంజీవరావుకు ఘన నివాళి..

- అర్పించిన..కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దారెల్లి మస్తాన్ మామ తడికమల్ల సంజీవరావు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియపరిచిన తెలగవరం గ్రామ ఉపసర్పంచ్ సిలువేరు నరసింహారావు. ముత్తయ్య. బుజ్జిబాబు.బాబు యేసుదాసు. మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే జనరల్ వార్డులలో పోటీ చేస్తా..

- పార్టీ నిర్ణయమే శిరోధార్యం.. వీరంశెట్టి సీతారాములు




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న

ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆదేశిస్తే మున్సిపాలిటీలోని జనరల్ వార్డులలో ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు కాంగ్రెస్ వైరా పట్టణ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఉన్నట్లు తెలుస్తుంది. వీరంశెట్టి సీతారాములు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో అవార్డు నాయకులతో కలిసి ఎన్నో కార్యక్రమాలు పాల్గొని పార్టీని ముందుకు నడిపించేందుకు అందరితో కలిసి ప్రయాణించాడు, ఆపదలో ఉన్న వారికి కూడా అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉండదని భరోసా ఇచ్చాడు, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం ఆదేశిస్తే జనరల్ వార్డులలో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని వీరం శెట్టి సీతారాములు తెలుపుతున్నాడు . ఇదే విషయమ వీరంశెట్టి సీతారాములు ను వివరణ అడగగ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి అనుగుణంగా పనిచేస్తానని ,వారు ఆదేశిస్తే జనరల్ వార్డులలో ఎక్కడ నుంచి అయినా తప్పకుండా పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి

# జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు

**• దుర్గాప్రసాద్‌కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే, మార్కెట్ చైర్మన్ వైరా మండలం యాదవ సంఘం తరపున స్వాగతం పలికిన.. వైరా మండల యాదవ సంఘం యువ అధ్యక్షుడు తోటకూరి వీరబాబు**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 /వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా మాజీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సతీమణి శ్రీమతి ఇందుమతి దంపతులు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. శనివారం విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, వైరా యాదవ సంఘం, మండల సంఘం యువ అధ్యక్షుడు తోటకూరి వీరబాబు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చేందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

**యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన డైరీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అనుదీప్ శనివారం ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా నాయకులకు, జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి



**•ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ(ఎం)ను ఆదరించండి**

**•సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 /వైరా (అక్షరం న్యూస్)

రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పట్టణ నాయకురాలు మచ్చా మణి అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాడే సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. వైరా మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో సిపిఎం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, అన్ని వార్డులలో డ్రైనేజీ, వీధిలైట్లు, అంతర్గత రోడ్లు తదితర స్థానిక సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తీరన్న, సంక్రాంతి నర్సయ్య, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ విస్తృతంగా పర్యటన





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో 9 వార్డు నందు ఇందిరమ్మ కాలనీ, రాజశేఖర్ నగర్, సుందరయ్య నగర్ లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ , పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర శ్రీధర్, కట్ల సంతోష్, పొదిలి హరినాథ్, చెరుకూరి కిరణ్, పమ్మి అశోక్, కట్ల నాగరాజు, పాలేటి నరసింహారావు, ఎడ్లపల్లి వీరయ్య చౌదరి, ఎస్డి అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసంలో ముస్లిం విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఖర్చులు ప్రభుత్వం భరించాలి



**జిల్లా సంక్షేమ అధికారికి వినతి పత్రం అందజేసిన.. . ఖమ్మం సిటీ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24( అక్షరం న్యూస్)

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు వసతి గృహాల్లో చదువుతున్న ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఇఫ్తార్ విందు కోసం అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ఖమ్మం సిటీ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి (డి డబ్ల్యు ఓ) ముజాహిద్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అబ్బాస్ బేగ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా కేంద్రంలో సుమారు 2000 మందికి పైగా ముస్లిం మైనార్టీ విద్యార్థులు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు చేపట్టే విద్యార్థులకు సాయంత్రం వేళల్లో పౌష్టికాహారంతో కూడిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వారిపై భారం పడకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా, ముస్లిం విద్యార్థులు అధికంగా ఉన్న ప్రతి పాఠశాలకు ఇఫ్తార్ ఏర్పాట్ల నిమిత్తం కనీసం 30 వేల రూపాయల చొప్పున నిధులను తక్షణమే మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఉన్న ఆచారాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రస్తుత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్ బేగ్ పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, చదువుకునే విద్యార్థులకు రంజాన్ మాసంలో ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది. విద్యార్థులకు పండ్లు, పానీయాలు మరియు అవసరమైన ఆహార పదార్థాల కోసం ప్రతి స్కూల్?కు నిధులు కేటాయిస్తే ప్రశాంతంగా తమ విద్యాభ్యాసాన్ని, ప్రార్థనలను కొనసాగించగలరు" అని వివరించారు. జిల్లా సంక్షేమ అధికారి ముజాహిద్ స్పందిస్తూ, ఈ విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు మరియు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం అండగా ఉంటాం ఆశీర్వదించండి ఎమ్మెల్యే రాందాస్ నాయక్





• మున్సిపాలిటీలో విస్తృత పర్యటన

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ఏడూ ఎనిమిది తొమ్మిది వార్డులలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు ముందుగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ద్వారకా నగర్ నుండి వీధి వీధి తిరుగుతూ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు వార్డులలో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అప్పటికప్పుడు అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు వార్డులలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ వస్తున్నాయా రావడం లేదా అని ఆరా తీసి వృద్ధులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైరా మునిసిపాలిటీలో సుమారు 70 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కూడా చేశామని త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని అలాగే మధిర రోడ్డు నుండి తల్లాడవైపు నూతనంగా మరో రోడ్డు నిర్మాణాన్ని చేపడతామని మున్సిపాలిటీలో షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణం కూడా చేపట్టి మున్సిపాలిటీని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని రింగ్రోడ్డు సెంటర్ నుండి రిజర్వాయర్ వైపు వెళ్లే మార్గానికి సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేశామని. సైడ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా డ్రైనేజీలు నిర్మాణాన్ని కూడా నిధులు మంజూరు చేశామని ఆయన వార్డులోని ప్రజలతో మాట్లాడి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళల అండగా ఉండాలని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రచారం చేశారు. మాటూరు పేట బ్రాహ్మణపల్లి వార్డులలో మహిళలు తమకు ఇందిరమ్మ చీరలు కావాలని అడగడంతో వెంటనే ఫోన్లో ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు మూడు రోజులలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్రాహ్మణపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి స్లాబ్ పనులు చేస్తున్న కూలీలతో కలిసి ఎమ్మెల్యే పని చేయడం లబ్ధిదారుడి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఎమ్మెల్యే పని చేయడం సంతోషంగా ఉందని ఇలాంటి ఎమ్మెల్యే ని ఇంతవరకు చూడలేదని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్.పనితి సైదులు. పనితి శ్రీను. పమ్మీ అశోక్. పొదిల హరినాథ్. ధర్నా రాజశేఖర్ . మిట్టపల్లి నాగి కొప్పురావూరి శబరి మిట్టపల్లి శ్రీనివాసరావు ఎడ్లపల్లి వీరయ్య పెద్దప్రోలు లక్ష్మయ్య కన్నెగంటి నాగేష్. షేక్ అన్వర్ బత్తుల శ్రీను వేముల రత్నాకర్. గుత్తికొండ వీరబాబు. గుడిమళ్ళ రత్తయ్య. గుడిమల్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యంపై ముసురుకుంటున్న ఫాసిజం






• పాసింజం పై ఉదాసినత ను పౌర సమాజ వదలాలి.. చరిత్ర హెచ్చరిస్తోంది.
• ప్రముఖ రాజకీయ విశ్లేషకులు
• పరకాల ప్రభాకర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24( అక్షరం న్యూస్)

ప్రసిద్ధ రాజకీయ విశ్లేషకుడు పరకాల ప్రభాకర్ శనివారం ఖమ్మం పట్టణంలో పి డి ఎస్ యు 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశంలో పెరుగుతున్న ఫాసిజంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశం ప్రమాదకర దశలోకి అడుగుపెడుతోందని ఆయన హెచ్చరించారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఇంకా ఎన్నాళ్లు ఎగురుతుందన్న ప్రశ్న ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతి ఒక్కరినీ కలవరపెడుతోందన్నారు. ఫాసిజం ఒక్కసారిగా ప్రజల్లోకి రాదని, ముందుగా మేధావులలోనే అది పాతుకుపోతుందని తెలిపారు. ఫాసిజాన్ని బలపరిచే ప్రధాన వర్గాలుగా మేధావులు, విద్యార్థులే మారతారన్నది చరిత్ర స్పష్టంగా నిరూపించిందన్నారు. జర్మనీలో ఫాసిజం అధికారంలోకి వచ్చిన సమయంలో ఆ దేశంలో ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారిలో తొంభై శాతం మందికి పైగా నాజీ పార్టీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఆ కాలంలో నాజీ పార్టీ సభ్యత్వం ఎనభై లక్షలకు చేరిందని, కార్మిక సభ్యత్వం రెండు కోట్లకు పెరిగిందని వివరించారు. ఒక రాజకీయ శక్తి మొత్తం సమాజాన్ని ఎలా కబళించగలదో జర్మనీ చరిత్ర చెబుతోందన్నారు. నాజీ పార్టీ చేస్తున్నది తప్పు అని ప్రశ్నించిన పది లక్షల మందిని జైళ్లలో బంధించారని, నలభై వేల మందిని హతమార్చారని గుర్తు చేశారు. అత్యంత దుర్మార్గమైన విషయం ఏంటంటే నాజీ పార్టీకి ఫాసిజానికి అండగా నిలిచింది మేధావి వర్గమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించాల్సిన వారు మౌనం వహించారని, విజ్ఞానం ప్రజలను కాపాడాల్సిన బదులు నియంతృత్వానికి ఆయుధంగా మారిందన్నారు. నేటి పరిస్థితులు కూడా ఇదే దిశలో వెళ్తున్నాయన్న హెచ్చరికను ప్రజలు గమనించాలన్నారు. ఫాసిజం ఎప్పుడూ జాతీయత పేరుతో, భద్రత పేరుతో, క్రమశిక్షణ పేరుతో వస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు. ఈ సదస్సులో పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృథ్వి కార్యదర్శి అనిల్ నరేందర్ నాయకులు అఖిల్ నరసింహారావు వెంకటేష్ లక్ష్మణ్ రాకేష్ నరేందర్ నరసింహారావు సాయి వెంకటేష్ సాయి కావ్య దీక్షిత అనూష తదితరులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లాడ ఎంపీడీవోగా ఏ శ్రీధర్ రాజు బాధ్యతలు స్వీకరణ

అందరి సహకారంతో అభివృద్ధికై సహకరిస్తా.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి 24 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల నూతన ఎంపీడీవో గా ఏ శ్రీధర్ రాజు శనివారం బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది సహకారంతో మండలాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తానని. అందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకునేందుకు ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, అధికారులతో పని చేయించుకోవడం తమ హక్కుగా భావించాలని . ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు మండల పంచాయత్ అధికారి ఏనుగు సురేష్ బాబు , కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు , కార్యాలయం సిబ్బంది తదితరులు ఆయనకి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.



## చేనేత కార్మికులకు నేతన్న రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం

• సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల
• చిత్రపటాలకు పాలాభిషేకం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం : మంత్రివర్యులు తుమ్మల క్యాంప్ ఆఫీస్ నందు చేనేత కార్మికులకు రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణా ప్రాంత పద్మశాలి సంగం అధ్యక్షులు మరియు 24 డివిజన్ కార్పొరేటర్ కమర్థపు మురళి మాట్లాడుతూ 01.04.2017 నుండి 31.03.2024 వరకు తీసుకున్న వ్యక్తిగత రుణాలకు చేనేత కార్మికులను వడ్డీ వ్యాపారులు మరియు మైక్రో ఫైనాన్స్ కంపెనీల ఒత్తిడి నుండి విముక్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు . పాత అప్పులు తీరడం ద్వారా బ్యాంకుల నుండి తిరిగి కొత్త 'వర్కింగ్ క్యాపిటల్' పొందే అవకాశం కల్పించిందన్నారు . జిల్లాలో లబ్ధిదారుల వివరాలు హనుమకొండ జిల్లాలో మొదటి విడతగా నిధుల జమ ప్రక్రియ పూర్తయింది . 6500 మందికి విడుదలైన మొత్తం రూ 49.90 కోట్లు ను జిల్లాలోని 1 ప్రధాన బ్యాంకుకు ఈ నిధులను బదిలీ చేసి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది . ఈ రుణమాఫీ చేనేత కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని , తిరిగి ఆత్మవిశ్వాసంతో వృత్తిని కొనసాగిస్తామని తెలుపుతూ పద్మశాలి అందరూ తరపున తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హనుమంతరావు , కార్పొరేటర్ తోట వీరభద్రం , పెండెం జనార్ధన్ , కుసుమ హనుమంతరావు , పులిపాటి సంపత్ , చందా వీరభద్రం , గూడూరు శ్రీనివాస్ , కాముని రమేష్ , సంగిశెట్టి సత్యనారాయణ , పెంటె వెంకటేశ్వర్లు , బండారు శ్రీనివాస్ , సాదు రమేష్ రెడ్డి , ప్రసన్న కృష్ణ , నాళ్ళశీ సతీష్ , మాసన శివ తదితరులు పాల్గొన్నారు .

## జనసేన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుంది

• మున్సిపల్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తాం నిబద్ధత కలిగిన నాయకులకు పార్టీ టికెట్ లు ఇస్తాం..
• మిరియాల రామకృష్ణ




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం : జనసేన పార్టీ మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తుందనీ ఆ పార్టీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ తెలిపారు . బైపాస్ రోడ్డు లోని కృష్ణా ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేసారు . జంపు జిలానీ నేతలను కాకుండా నిబద్ధత గల యువతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు . ఒక పార్టీలో గెలిచి పదేళ్ళ పదవులు అనుభవించి మళ్లీ మరో పార్టీలో చేరుతూ వాళ్లే కోట్లు పోసి టికెట్లు కొనుక్కుంటున్నారనీ విమర్శించారు . జరగబోయే కార్పొరేషన్ , మున్సిపల్ ఎన్నికల్లో అధికార , ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇవ్వబోతున్నామని తెలిపారు . ఈ కార్యక్రమం లో బండారు రామకృష్ణ , బానోత్ దేవేందర్ , ఉత్తమ్ , హసీనా తదితరులు పాల్గొన్నారు .

## ఏదులాపురం మున్సిపల్ పోరు కాంగ్రెస్‌లోకి వలసల జోరు

'చేరికల' జోరుతో కారు బేజారు.. 4వ వార్డులో గులాబీకి షాక్



.ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీ : ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. శనివారం 4వ వార్డులో బీఆర్ఎస్?కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు అరెంపుల జ్యోతి, అరెంపుల బ్రహ్మం దంపతులు తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి చేరారు. తాజాగా అరెంపుల దంపతులతో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్?లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.

# ఇసిసిఇ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా సర్పంచ్ పొట్లపల్లి రమాదేవి రాజా





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

వేప కుంట్ల గ్రామపంచాయతీ నందు అంగన్వాడి సెంటర్ నందు ఇసీసీఇ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది అందుకు ముఖ్య అతిథిగా వేపకుంట్ల గ్రామ సర్పంచ్ శ్రీమతి పొట్లపల్లి రమాదేవి రాజా పాల్గొని అంగన్వాడి సెంటర్ నందు ఉన్నటువంటి పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించడానికి వారి యొక్క ఆరోగ్య విషయం పట్ల గాని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారి పట్ల శ్రద్ధ వహిస్తూ వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ ఏ రకమైనటువంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ నాకు తెలియజేయండి మీకు మీ అంగన్వాడి ె స ం ట ర ్ల క ు సంబంధించినటువంటి విషయంలో ఏ రకమైనటువంటి సమస్యలు ఉన్నా గాని వాటి సమస్యలకు కావలసినటువంటి అన్ని రకాలుగా గ్రామపంచాయతీ నుండి మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సర్పంచ్.తెలియజేయడమైనది అదేవిధంగా వేపకుంట్ల హైస్కూల్ నందు హెడ్మాస్టర్ ని మరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తోటి కూడా నాకు తెలియజేయండి నేను వెంటనే అటువంటి సమస్యలను పరిష్కరించి ఏ విధమైనటువంటి ఇబ్బందులు లేకుండా విద్య విషయంలో రాజు పడవద్దు మంచి రిజల్ట్ రావాలి మీరందరూ నాకు సహకరించాలి అని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ తో మాట్లాడటం జరిగింది స్కూల్ కి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల గురించి మీరు నాకు తెలియజేయండి వెంటనే వాటిని అమలు చేస్తాను విద్యలో ఆహారం విషయంలో మీ స్కూలుకు సంబంధించిన ప్రతి విషయంలో ఎల్లవేళలా నేను అందుబాటులోను ఉంటాను అని అని హెడ్ మాస్టర్ కి మాట ఇచ్చి పిల్లలు బాగుండాలా విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని మిమ్మల్ని కోరుకుంటూ ఎల్లవేళలా అన్ని విషయాల్లో అందుబాటులోనే ఉంటానని వేపకుంట్ల గ్రామ సర్పంచ్ గా నేను శ్రీమతి పొట్లపల్లి రమాదేవి రాజా మాట ఇస్తున్నాను అని తెలియజేశారు.

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోపాలపేట గ్రామంలో పశు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ తాళ్లసుధారాణి

•ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

•మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి అనాస్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని గోపాల్పేట గ్రామంలో ఖమ్మం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (గోపాలమిత్ర) వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం స్థానిక సర్పంచ్ శ్రీమతి తాళ్ల సుధారాణి ప్రారంభించారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి అనాస్ పశువులకు వైద్య చికిత్సలు చేశారు. ఈ శిబిరం నందు చూడి పరీక్షలు, ఎదకొచ్చిన పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి, వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి దూడలకు నట్టల మందులు త్రాగించినారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పాడి పశువుల పోషకలను ఉద్దేశించి గర్భోత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సకాలంలో చూడి కట్టించాలని అధిక పాలు దిగుబడికి మేలైన పశుగ్రాసాలు పెంపకం చేపట్టాలని మరియు సమీకృత ఆహారాన్ని అందించినట్లయితే రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలపేట పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, గోపాల మిత్రులు డి వెంకటేశ్వర్లు, టి. వెంకటేశ్వర్లు, జి రమేష్, దాసు, లక్ష్మణరావు, పశు వైద్య సిబ్బంది టీ నాగరాజు, వరలక్ష్మి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య మైనారిటీలకు అందించడం జరుగుతుందని అన్నారు. లిఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు. మైనారిటీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనారిటీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. లిమనం బాగుపడాలంటే చదువు చాలా కీలకమని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారని అన్నారు.లి ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి






• అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

• ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ..

• రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. లిరంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధి దీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మసీదు పరిసరాల ప్రాంతాల్లో కుక్కలకు, కోతులకు ఎట్టి పరిస్థితుల్లో ఆహారం పెట్టవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు.షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. లినిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు.లి ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా లిఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, పోలీస్ సిఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్త రిపోర్టర్ తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 24(అక్షరం న్యూస్)

ఓదెల వార్త పత్రిక రిపోర్టర్ చెరుకు శంకరయ్య తండ్రి చెరుకు రాజవీరు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై. రాజా వీరు.చిటపటనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ తో పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కందుల సదాశివ్ కందుల అశోక్ పటేల్ కోటంచ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం చైర్మన్ బిక్షపతి ఇంద్రనగర్ సర్పంచ్ రామకృష్ణ తో పాటు చెరుకు మహేష్ పృధ్వి తదితరులు పాల్గొన్నారు

# గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలి అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు.



ఖమ్మం / స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరం న్యూస్)

జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు.లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు.

ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరీ కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలోలి జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ పరికరాలతో రైతులకు సాగు సులభతరం: ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 24 / అక్షరం న్యూస్

వ్యవసాయ సాగులో రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ప్రభుత్వం రాయితీపై అత్యాధునిక వ్యవసాయ పరికరాలను అందజేస్తోందని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్?లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2025-26 సంవత్సరానికి గాను 'సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్' పథకం కింద దండేపల్లి, హాజీపూర్, లక్షెట్టిపేట మండలాలకు చెందిన 81 మంది రైతులకు రూ. 35.31 లక్షల విలువైన పరికరాలను అందజేశామని తెలిపారు. ఇందులో రూ. 16.24 లక్షల మేర ప్రభుత్వం రాయితీ కల్పించిందని, 6 పవర్ టిల్లర్లు, 6 రోటవేటర్లు, 52 పవర్ స్ప్రేయర్లు, 16 బ్రష్ కట్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామని వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, బీమా వంటి పథకాలను అమలు చేస్తోందని, మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పయ్యావుల పద్మ ముని, జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ, ఆత్మ చైర్మన్ సింగటి మురళి, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మరియు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు

## యువత ఐక్యత కోసం మైభారత్ యువ మండల్ వికాస్ అభియాన్ ప్రోగ్రామ్




చొప్పదండి /కరీంనగర్, జనవరి 24 (అక్షరం న్యూస్ )

గ్రామీణ యువతను ఏకంచేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్ కరీంనగర్-నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ చొప్పదండి ' వారి ఆధ్వర్యంలో "యువ మండల్ వికాస్ అభియాన్" కార్యక్రమాన్ని 5 రోజులలో 50 ఊరులలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా చొప్పదండి ఎంపీడీఓ ఆఫీస్ లో యువ జన సంగల నాయకులకు యూత్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా కరీంనగర్ జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం అని తెలిపారు. ఇప్పటివరకు యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసి, వారిని 'మై భారత్ కరీంనగర్ " ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ చల్ల అనూష్, నవతరం యూత్ అదెక్షులు కల్లెం మనీష్ రెడ్డి, జాగిరి సాయి గణేష్, చల్లా అచ్యుత్,బుర్ర మనోహర్,రాజేందర్,కొత్తూరి రమేష్,కొత్తూరి సాగర్,మెట్పల్లి సాగర్,సంబోజో సాయి కుమార్,ఆకాశ్,మధు తడితరులు పాల్గొన్నారు

## హీరోలుగా ఎంట్రీ ఇస్తున్న డీఎస్పీ, లోకేశ్ కనగరాజ్

తెర వెనక సత్తా చాటిన ఎందరో సాంకేతిక నిపుణులు, డైరెక్టర్లు తెర పైనా సందడి చేశారు. నటులుగానూ తమదైన ముద్ర వేశారు. ఇదే దారిలో ఇప్పుడు మరికొందరు హీరోలుగా పరిచయం కానున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తన సంగీతంతో శ్రోతలను ఉర్రూతలూగిస్తున్న దేవిశ్రీ ప్రసాద్ ఎల్లమ్మ' మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. డప్పు కళాకారుడిగా ఆయన నటిస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న చిత్రమిది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం కూడా డీఎస్పీనే అందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'ఖైదీ', 'విక్రమ్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్- యాక్షన్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో ప్రేక్షకులతోపాటు సినీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిన మలయాళ దర్శకుడు అభిషన్ జీవింత్ ఈ మూవీలో ఓ పాత్ర పోషించిన ఆయన.. 'విత్ లవ్' తో హీరోగా మారారు. ఈ రొమాంటిక్ డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్. మదన్ దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 6న తెలుగులోనూ విడుదల కానుంది. కొరియోగ్రాఫర్ యశ్ హీరోగా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాని 'దిల్ రాజు ప్రొడక్షన్స్' సంస్థ గతంలో ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియోనూ విడుదల చేసింది. కానీ, తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. ఈ విభిన్న ప్రేమకథా చిత్రానికి శశికుమార్ దర్శకుడు. ÷ట్ మాస్టర్ పీటర్ హెయిన్ మూవీ కూడా అంతే. అనౌన్స్ చేసి చాలాకాలమైనా మరో అప్‌డేట్ లేదు. ఈ చిత్రానికి మా వెట్రి దర్శకుడు. టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.

# చెన్నూర్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం మంత్రి గడ్డం వివేకానంద






మంచిర్యాల జిల్లా /చెన్నూర్ /జనవరి 24 /అక్షరం న్యూస్ /

చెన్నూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక, గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ మురళికృష్ణ తో కలిసి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 50 లక్షల నగరాభివృద్ధి నిధులతో మున్సిపాలిటీ ప్రవేశ ప్రాంతంలో నిర్మించనున్న 'స్వాగత తోరణం' (ఖమాన), రూ. 1 కోటితో వివిధ వార్డుల్లో కల్వర్టులు, మరియు రూ. 50 లక్షలతో ఏర్పాటు చేయనున్న పార్కు పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చెన్నూర్ పట్టణంలో సుమారు రూ. 50 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రూ. 1.20 కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో స్మశాన వాటికను ఏర్పాటు చేస్తున్నామని, అంబేద్కర్ విగ్రహం సమీపంలో జిమ్, వాకింగ్ ట్రాక్ సౌకర్యాలతో ఆధునిక పార్కును నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల చిరకాల కోరికైన ఆర్టీసీ డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే చెన్నూర్ నుండి హైదరాబాద్?కు నేరుగా బస్సు సర్వీసును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ డిగ్రీ కళాశాలకు రూ. 2 కోట్లు, జూనియర్ కళాశాలకు రూ. 1.50 కోట్లు కేటాయించామన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి నియోజకవర్గవ్యాప్తంగా 250 బోర్లు వేయించామని, అమృత్ పథకం ద్వారా రూ. 30 కోట్లతో ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇచ్చే పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, డయాలసిస్ యూనిట్ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. వివిధ నిధుల ద్వారా చెన్నూర్?ను ఆధునికీకరిస్తున్నామని, సమీకృత కూరగాయల మార్కెట్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు తుది దశకు చేరుకున్నాయని, కోటపల్లిలోని ఆశ్రమ పాఠశాల ప్రారంభానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అశోక్ పెటిలైజర్ కోరమండల్ ఆధ్వర్యంలో రైతులకు సైకిల్ పోటీ





ఓదెల) పెద్దపల్లి జనవరి 24(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో అశోక్ పెటిలైజర్ అండ్ సీడ్స్ ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సౌజన్యంతో జీలకుంట గ్రామంలో శనివారం రైతులకు రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రైతులకు సైకిల్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు ఈ పోటీలో గ్రామంలో దాదాపు 30 35 మంది పోటీలో పాల్గొన్నారు పోటీలో మొదటి విజేతగా. వంగల కోమల్ రెడ్డి రెండో విజేతగా బండారి సారయ్య . మూడో విజేతగా గడ్డం రాజేందర్ గెలుపొందారు. విజేతలకు ఈ సందర్భంగా విజేతలకు కోరమండల్ లిమిటెడ్ కు చెందిన నానో డిఏపి మందుల ను బహుమతులుగా అందించారు

ఈ సందర్భంగా కోరమండల్ సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నకిలీ మందులతోటి మోసపోకూడదని ఉద్దేశంతోటే రైతులకు అవగాహన సదస్సు నిర్వహించాలని కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థకుమా రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అనంతరం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజర్ రాహుల్ మాట్లాడుతూ తగికుండా ప్రతి రైతు తప్పకుండా పంటలకు తగిన మోతాదుల ప్రకారమే ఎరువులు వాడుకోవాలని మోతాదుకు మించి వాడినట్టయితే దిగుబడి తగ్గిందని అన్నారు ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని అందించిన రైతులకు ప్రతి ఒక్కరికి మరియు సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజర్ రాహుల్ గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ ,అశోక్ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ ప్రొప్రైటర్ గొట్టే రాజేందర్ ,వార్డు సభ్యులు మరియు రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## మళ్లీ రెచ్చిపోయిన హార్దిక్..



టీమిండియా ఆటగాళ్లు మైదానంలో ఎంత దూకుడుగా ఉంటారో, కొన్నిసార్లు మైదానం బయట కూడా అంతే వేడిని ప్రదర్శిస్తుంటారు. తాజాగా రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20కి ముందు హార్దిక్ పాండ్యాకు సంబంధించిన ఒక వీడియో చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు హార్దిక్ ప్రాక్టీస్ కోసం మైదానంలోకి వస్తున్న సమయంలో, అక్కడ ఉన్న కామెంటేటర్ మురళీ కార్తీక్‌తో ఏదో విషయంలో వాగ్వాదానికి దిగాడు. మొదట సాధారణంగా మొదలైన వీరి సంభాషణ, కొద్దిసేపటికే సీరియస్ చర్చగా మారింది. హార్దిక్ ముఖ కవళికలు చూస్తుంటే అతను చాలా కోపంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.వైరల్ అవుతున్న వీడియోను గమనిస్తే.. హార్దిక్ మాట్లాడుతూ దూరం వెళ్లిపోవడం, మళ్ళీ వెనక్కి వచ్చి మురళీ కార్తీక్ దగ్గర నిలబడి గట్టిగా ఏదో చెప్పడం కనిపిస్తుంది. మురళీ కార్తీక్ కూడా తన వాదనను వినిపించడానికి ప్రయత్నించినప్పటికీ, హార్దిక్ ఏమాత్రం తగ్గలేదు. ఈ వీడియోను షేర్ చేసిన క్రికెట్ సెంట్రల్ అనే ఎక్స్ ఖాతా.. "రాయ్‌పూర్‌లో రెండో టీ20 ప్రారంభానికి ముందు హార్దిక్ పాండ్యా, మురళీ కార్తీక్ మధ్య పెద్ద గొడవ జరిగింది" అని పేర్కొంది. అయితే ఈ గొడవకు గల అసలు కారణం ఏమిటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలియలేదు. కేవలం అది సరదా చర్చా లేక నిజంగానే విభేదాలా అన్నదానిపై స్పష్టత లేదు. మరోవైపు న్యూజిలాండ్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టీ20లో బ్యాట్‌తో 25 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్‌లో ఒక వికెట్ తీశాడు. ఇక రాయ్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు లక్ష్యాన్ని త్వరగా ముగించడంతో హార్దిక్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో ఒక కీలక వికెట్ పడగొట్టి తన వంతు సహకారం అందించాడు. ఈ గొడవ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు హార్దిక్ వైఖరిని తప్పుపడుతుంటే, మరికొందరు మురళీ కార్తీక్ ఏమైనా అనవసరమైన ప్రశ్నలు అడిగి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా హార్దిక్ మైదానంలో తన సహచర ఆటగాళ్లపై, ప్రత్యర్థులపై కోపం ప్రదర్శించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఒక సీనియర్ మాజీ క్రికెటర్‌తో ఇలా వ్యవహరించడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ వివాదంపై అటు హార్దిక్ కానీ, ఇటు మురళీ కార్తీక్ కానీ ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609